ప్రజాశక్తి

శుక్రవారం 19 ఏప్రిల్ 2024 8 పేజీలు



తిరుపతి

చిత్తూరు

ప్రమాదాలకు నిలయంగా ఎంఎస్ అగర్వాల్

'స్థానికులను' విస్మరించి బీహార్ కార్మికులతో విధులు
ఏళ్ల తరబడి కుటుంబాలకు దూరంగానే కార్మికులు
కాలుష్యంతో ఇబ్బంది పడుతున్న పరిసర ప్రజలు

ప్రజాశక్తి - నాయుడుపేట

ఎంఎస్ అగర్వాల్ పరిశ్రమ ప్రమాదాలకు నిలయంగా మారింది. పెద్దఎత్తున ప్రమాదం జరిగితే తప్ప విషయం బయటకు పొక్కనీకుండా యాజమాన్యం లోలోపలే కార్మికులతో సర్దుబాటు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక కార్మికులు వంద మంది ఉంటే, బీహార్‌నుంచి వలసొచ్చిన కార్మికులు 300 మంది ఉండటం గమనార్హం. వీరికి ఒక్కొక్కరికి 18వేలు వేతనం ఇస్తున్నామని యాజమాన్యం చెబుతున్నా, వీరి బతుకులు దుర్భరంగా ఉన్నాయి. 300 మంది బీహార్ కార్మికులను చిన్న చిన్న గదుల్లో ఉంచుతారు. పరిశ్రమ విధులు రెండు షిఫ్ట్‌లుగా ఉంటుంది. ఒక షిఫ్ట్‌కు గదిలో ఇద్దరు వెళితే, మరో ఇద్దరు రెస్టు తీసుకుంటారు. నలుగురూ గదిలో ఉండేలా కాకుండా షిఫ్ట్‌లను ఆ విధంగా యాజమాన్యం సర్దుబాటు చేస్తుండటం గమనార్హం. బీహార్ వలస కార్మికులు ఏళ్ల తరబడి కుటుంబాలకు దూరంగానే ఉంటూ పొట్టకూటి కోసం ఈ పరిశ్రమలో బతుకు జీవనం సాగిస్తున్నారు. ఎపుడూ కణకణ మండే స్టీలు పరిశ్రమ వల్ల వాతావరణం కలుషితం అవుతుందని పరిసర గ్రామాల ప్రజలు గతంలో ఒకసారి కలెక్టరేట్‌కు విచ్చేసి వినతిపత్రం ఇచ్చారు. అయినా స్పందన నామమాత్రమే. తాజాగా బీహార్‌కు చెందిన పరమేష్ కుమార్ (23) మృతితో విషయాలను 'ప్రజాశక్తి' వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది.

పెళ్లకూరు మండలంలోని పెన్నేపల్లి గ్రామం వద్ద ఎంఎస్ అగర్వాల్ స్టీలు ఫ్యాక్టరీ ఉంది. ఈ ఫ్యాక్టరీలో 400 మంది కార్మికులు మూడు షిఫ్ట్‌లుగా పనిచేస్తారు. అందులో వంద మంది కంపెనీ ఎంప్లాయీస్ ఉండగా, 300 మంది బీహార్‌కు చెందిన వారిని శ్రీ గణేష్ ఎంట్రర్‌ప్రైజెస్ ఏజెన్సీ ద్వారా తీసుకొచ్చి పనిచేయిస్తున్నట్లు సమాచారం. ఈ పరిశ్రమ తొలుత విక్కీ ఇండస్ట్రీగా ప్రారంభమయ్యింది. కొన్నేళ్ల తరువాత ఉత్పత్తి నిలిపేయడంతో శక్తి ఇండస్ట్రియల్ వారు కొనుగోలు చేసి, తిరిగి ఉత్పత్తిని ప్రారంభించారు. ఆ సందర్భంగానే పనులు జరుగుతున్న సమయంలో చెన్నయ్‌కి చెందిన ఓ వ్యక్తి షార్ట్ సర్క్యూట్‌తో పెయింట్ల నుంచి మంటలు చెలరేగి శరీరం కాలిపోయింది. నాయుడుపేటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం అందించారు. ఈ విషయాన్ని అప్పట్లో 'ప్రజాశక్తి' పత్రిక మాత్రమే వెలుగులోకి తెచ్చింది. పత్రికలో వార్త రావడంతో చెన్నయ్‌లో మెరుగైన చికిత్స అందించి అతనికి నష్టపరిహారం అందించినట్లు అప్పటి యాజమాన్యం తెలియజేసింది. ప్రస్తుతం శక్తి ఇండస్ట్రీ వారి నుంచి ఎంఎస్ అగర్వాల్ వారు ఫ్యాక్టరీని కొనుగోలు చేసి నడపుతున్నారు. ఏప్రిల్ 13న ప్రమాదం జరిగితే, 16వ తేదీ మంగళవారం ప్రమాదం జరిగిన బీహార్‌కు చెందిన పరమేష్ కుమార్ (23) మృతిచెందాడు.

ప్రమాదవశాత్తు జరిగింది : సుబ్రమణ్యం రెడ్డి, జిఎం

పరమేష్‌కుమార్ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది. మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రమాదం జరిగినపుడు వాళ్ల సొంత బాబాయి పక్కనే ఉన్నాడు. కుటుంబ సభ్యులకు కంపెనీ నుంచి 10 లక్షల సాయం అందించాం. అంబులెన్స్‌కు లక్ష రూపాయలు, మరో యాభైవేలు సొంత ఖర్చులకు ఇచ్చాం. కంపెనీ తరుపున బెనిఫిట్స్ అందించి అండగా ఉంటాం.

స్థానికులకు అవకాశం ఇవ్వాలి
శివకవి ముకుంద, సిఐటియు

పరిశ్రమలో మొత్తం 400 మంది కార్మికులు పనిచేస్తున్నారు. స్థానికులకు ఉద్యోగాల్లేకుండా ఇబ్బందులు పడుతుంటే, ఎక్కడో బీహార్ నుంచి శ్రీ గణేష్ ఎంటర్‌ప్రైజెస్ పేరుతో కార్మికులను వలస తీసుకురావాల్సిన అవసరం ఏంటి. కార్మికులకు ఏర్పాటు చేసిన గదులు సైతం పిచ్చుకగూళ్ల కంటే అధ్వానంగా ఉన్నాయి. వారికి అందిస్తున్న సరుకులు సైతం నాశిరకంగా సప్లై చేస్తున్నారు. తరువాయి.. 2 లో

చంద్రగిరిలో పులివర్తి నాని

చంద్రబాబు తరపున శుక్రవారం నామినేషన్ వేసేందుకు ..

నామినేషన్ల 'జాతర'

నేడు జిల్లాలోని తమిళనాడు ఓటర్లకు సెలవు
తొలిరోజు తిరుపతి జిల్లాలో 1+15 దాఖలు
చిత్తూరు జిల్లాలో 1+11

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో నామినేషన్ల జాతర ప్రక్రియ ప్రారంభమయ్యింది. తొలిరోజు తక్కువగానే నామినేషన్లు వేశారు. ఒక పార్లమెంట్ నియోజకవర్గం, ఏడు అసెంబ్లీ స్థానాల్లో అబ్యర్థులు గురువారం నుంచి నామినేషన్లు వేస్తున్నారని కలెక్టరేట్‌లో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్‌కుమార్ 'మీడియా'కు తెలిపారు. తమిళనాడులో శుక్రవారం పోలింగ్ జరగనున్న నేపథ్యంలో తిరుపతి జిల్లాలోని తమిళనాడు ఓటర్లకు సెలవును ప్రకటించారు. ఆయా యాజమాన్యాలు ఓటు హక్కును కార్మికులు, ఉద్యోగులు వినియోగించుకునేలా చూడాలని హితవు పలికారు. తిరుపతి జిల్లాలో ఎంపికి ఒకరు, అసెంబ్లీకి 15 దాఖలయ్యాయి. చిత్తూరు జిల్లాలో ఎంపికి ఒకరు, 11 అసెంబ్లీకి దాఖలయ్యాయి. శుక్రవారం నారా చంద్రబాబునాయుడు తరపున కుప్పంలో ఆయన సతీమణి నారా భువనేశ్వరి నామినేషన్ వేయనున్నారు. పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భారీ ర్యాలీతో వేయనున్నారు. జీడీనెల్లూరులో మాజీ ఎంఎల్ఎ ఆర్.గాంధీ టిడిపి అభ్యర్థిగా నామినేషన్ వేయడం చర్చనీయాంశమయ్యింది.

ముందుచూపు'

జీడీనెల్లూరులో నామినేషన్ వేసిన గాంధీ

నామినేషన్ల పర్వం గురువారం నుంచి ప్రారంభమయ్యిందని, అన్ని నియోజకవర్గాల్లోనూ ఆర్‌ఒలు ఏర్పాట్లను సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పార్లమెంట్ స్థానాలకు పోటీచేసే అభ్యర్థులు కలెక్టరేట్‌లో, అసెంబ్లీ స్థానాల్లో పోటీచేసే అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల ప్రధాన కేంద్రాల్లో నామినేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక్కో అభ్యర్థి గరిష్టంగా నాలుగు సెట్లను దాఖలు చేయవచ్చని తెలిపారు. అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుందని, మిగిలిన వారిని వంద మీటర్ల దూరంలోనే ఆపేస్తారని చెప్పారు. పోటీచేసే అభ్యర్థులు పార్లమెంట్‌కు 25వేలు, ఎస్సీ అభ్యర్థి అయితే 12,500, అసెంబ్లీకి పదివేలు, ఎస్సీ అభ్యర్థి అయితే ఐదువేలు ధరావత్తు చెల్లించాల్సి 2 లో



నామినేషన్లకు ముహూర్తాల వేట 2 లో

ఆర్టీసీ బస్టాండా...? అదెక్కడ..?

చంద్రగిరిలో దశాబ్దాలుగా నిరుపయోగం
తిరుపతి-రేణిగుంటకు బస్సు సర్వీసుల్లేక ఇక్కట్లు

ప్రజాశక్తి - రామచంద్రాపురం (చంద్రగిరి)

ఏ ఊరికైనా ఆర్టీసీ బస్టాండ్ అత్యంత ముఖ్యం.. అందునా వేసవికాలం అయితే బస్టాండ్ ఆవశ్యకత కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. అయితే చంద్రగిరిలో ఆర్టీసీ బస్టాండ్ దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉంది. తిరుపతి, రేణిగుంటకు వెళ్లేందుకు బస్సు సర్వీసుల్లేక ప్రయాణికుల బాధ వర్ణనాతీతం. చంద్రగిరి – రేణిగుంట బస్సు సర్వీసులు తిరుగుతున్నపుడు యూనివర్సిటీల్లోనూ, కాలేజీల్లోనూ చదివే విద్యార్థులకు, రుయా, స్విమ్స్ రోగులకు, తిరుపతి వెళ్లే ప్రయాణికులకు, రేణిగుంటకు వెళ్లేవారికి ఎంతో సౌకర్యవంతంగా ఉండేది. ప్రస్తుతం ఈ సర్వీసుల స్థానంలో 'షేర్' ఆటోలు పెద్దఎత్తున ప్రవేశించాయి. చంద్రగిరి నుంచి తిరుపతికి రావాలన్నా, తిరుపతి నుంచి రేణిగుంటకు పోవాలన్నా షేర్ ఆటోలే దిక్కు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సొంత ఊరైనా, ప్రస్తుతం పోటీలో ఉన్న టిడిపి అభ్యర్థి పులివర్తి నాని, వైసిపి అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు సైతం ఈ సమస్య పట్టీపట్టనట్లుగానే వ్యవహరిస్తున్నారు. చంద్రగిరిని చెన్నపట్నం చేస్తామని ప్రగల్భాలు పలికే రాజకీయ నాయకులు, కనీసం బస్టాండ్ సౌకర్యం కల్పించకపోవడం గమనార్హం. నిరుపయోగంగా ఉన్న ఆర్టీసీ బస్టాండ్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది.

చంద్రగిరి నియోజకవర్గ కేంద్రంలో ఎపిఎస్ఆర్‌టిసి బస్టాండ్ ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ హయాంలో స్థల సేకరణ చేసి బస్టాండ్ నిర్మాణం చేపట్టారు. అప్పటి రోడ్లు భవనాల శాఖ మంత్రి గల్లా అరుణకుమారి 2009, ఫిబ్రవరి 25న ఆర్టీసీ బస్టాండ్‌ను ప్రారంభించారు. అప్పట్లో ప్రయాణికులకు, విద్యార్థులకు, ప్రైవేట్, ప్రభుత్వ ఉద్యోగుల సౌకర్యార్థం చంద్రగిరి – రేణిగుంట (వయా టౌన్‌క్లబ్, ఎస్‌విఆర్‌ఆర్ ఆస్పత్రి, భవానీనగర్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, బస్టాండ్) మీదుగా ఆర్టీసీ బస్సులు నడిచేవి. అలాగే తిరుపతి నుంచి చిత్తూరు, పాకాల, పుంగనూరు మార్గాల వైపు వెళ్లే ఆర్టీసీ సర్వీసులు బస్టాండ్ లోపలికి వచ్చి ప్రయాణికులను ఎక్కించుకుని వెళుతూ ఉండేవి. కానీ గత ఐదేళ్లుగా ఎపిఎస్ఆర్‌టిసి అధికారులు చంద్రగిరి – రేణిగుంట టౌన్ సర్వీసు బస్సులను క్రమేపీ తగ్గించుకుంటూ వచ్చి, చివరకు పూర్తిగా రద్దు చేశారు. దీంతో విద్యార్థులు, వ్యాపారుల, ఉద్యోగులు, కూలీలు, ప్రయాణికుల బాధ వర్ణనాతీతం. ఇదే అదునుగా ఆటో, జీపు, ట్యాక్సీ డ్రైవర్లు ప్రయాణికుల నుంచి పెద్దమొత్తంలో డబ్బు వసూలు చేస్తున్నా ఓ రకంగా సేవలందిస్తున్నారనే చెప్పొచ్చు. మండు వేసవిలో ఈ ఆటోలు కూడా లేవంటే ప్రయాణికుల బాధ చెప్పలేం. అనేకమార్లు సిట్టింగ్ ఎంఎల్ఎ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దృష్టికి తరువాయి.. 2 లో

(మొదటి పేజీ తరువాయి)

నామినేషన్ల 'జాతర'

ఉంటుందన్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు స్వీకరిస్తామన్నారు. ప్రభుత్వ సెలవు దినాల్లో నామినేషన్ల స్వీకరణ ఉండదన్నారు. 26వ తేదీ స్క్రూటీని, 29న ఉపసంహరణ ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ అనంతరం అభ్యర్థుల జాబితా డిక్లేర్ చేసి, సిఇఓ కార్యాలయానికి అప్రూవల్‌కు పంపుతామన్నారు. నామినేషన్ దరఖాస్తు చేసినప్పటి నుంచి వారు చేసే ఖర్చును వ్యక్తిగత ఖాతాకు నమోదు చేస్తామన్నారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌లు అభ్యర్థి ఖాతాలో లెక్కిస్తామన్నారు. అభ్యర్థులపై క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉంటే, అభ్యర్థి దోషిగా నిర్ధారించబడిన కేసుల గురించి డిక్లరేషన్‌ను ఇవ్వాల్సి ఉంటుందన్నారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య పాల్గొన్నారు. తిరుపతి నియోజకవర్గం ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి అదితిసింగ్ మాట్లాడుతూ ఎన్నికల నియమాలు పాటించాలని సూచించారు.

ఖర్చులు పక్కాగా ఉండాలి : విజి శేషాద్రి

అనంతరం తిరుపతి, సత్యవేడు, శ్రీకాళహస్తి, చంద్రగిరి నియోజకవర్గాల అభ్యర్థుల ఖర్చులను వ్యయ పరిశీలకులు విజి శేషాద్రి సమీక్షించారు. గురువారం కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా తాను పర్యటించి రికార్డులను పరిశీలిస్తానని చెప్పారు. ఖర్చుల నోడల్ ఆఫీసర్ చరణ్ రుద్రరాజు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

నేడు తమిళనాడు ఓటర్లకు సెలవు

తమిళనాడులో శుక్రవారం ఏప్రిల్ 19న సాధారణ ఎన్నికలు 2024 జరగనున్న నేపథ్యంలో తమిళ నాడులో ఓటు హక్కు కలిగి తిరుపతి జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు వారి ఓటు హక్కును వినియోగించుకునేందుకు సెలవు దినంగా ప్రకటించినట్లు కలెక్టర్ తెలిపారు. సంబంధిత యాజమాన్యాలు తమ తమ పరిధిలో పనిచేస్తున్న తమిళనాడు కార్మికులు, ఉద్యోగులకు వారు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని ప్రవీణ్ కుమార్ గురువారం సాయంత్రం తగు ఉత్తర్వులు జారీ చేశారు.

తొలిరోజు 16నామినేషన్లు దాఖలు

గురువారం తిరుపతి జిల్లాలో ఎంపి, అసెంబ్లీకి కలిపి 16 నామినేషన్లు దాఖలయ్యాయి. తిరుపతి పార్లమెంట్‌కు లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయ్‌కుమార్ నామినేషన్ వేశారు. సూళ్లూరుపేటలో కిలివేటి సంజీవయ్య (వైసిపి), వెంకటగిరిలో నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి (వైసిపి), చంద్రగిరిలో పులివర్తి నాని (టిడిపి), తిరుపతిలో భూమన అభినయ్‌రెడ్డి (వైసిపి), పెంచల ప్రసాద్ (ఇండిపెండెంట్), కృష్ణచైతన్య (స్వతంత్ర), బండ్ల చంద్రశేఖర్ (స్వతంత్ర), నవీన్ బృంగి (స్వతంత్ర), పాపిరెడ్డిగారి సోమశేఖర్‌రెడ్డి(స్వతంత్ర), సోడిశెట్టి నరేష్ (స్వతంత్ర), శ్రీకాళహస్తిలో బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి (టిడిపి), రిషితరెడ్డి బొజ్జల (టిడిపి), కె.దినద్‌బాబు (భారత చైతన్య యువజన పార్టీ), సత్యవేడులో నూకతోటి రాజేష్ (వైసిపి), బాల గురవం బాబు(ఇండియన్‌నేషనల్ కాంగ్రెస్ పార్టీ), నామినేషన్ వేశారు. గూడూరు నుంచి ఎటువంటి నామినేషన్ దాఖలు కాలేదు.

సత్యవేడులో..

ఆధిపత్య పోరుతో అడ్డంకి

ప్రజాశక్తి - తిరుపతి (మంగళం)

తిరుమలనే నమ్ముకుని అక్కడకు వచ్చే యాత్రికలుకు శ్రీవారి చిత్రపటాలు, వివిధ రకాల వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాడా వీధుల విస్తరణలో భాగంగా దశలవారీగా మమ్మల్ని తిరుపతికి తరలించారు. మంగళం పరిధిలోని తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన స్థలంలో ఇల్లు కట్టించి, 2015లో అప్పటి టిటిడి ఛైర్మన్ చదలవాడ క్రిష్ణమూర్తి, ఈవో సాంబశివరావు చేతుల మీదుగా లబ్దిదారులకు ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ఇక్కడివరకూ బాగున్నా 2004-05లో పద్మావతినగర్‌కు ఎగువున తిరుమల నగర్ నుంచి వ్యర్థ నీటి కాల్వ పద్మావతినగర్ గుండా చెన్నాయిగుంట చెరువుకు వెళ్లేది. వర్షాలు పడే సమయంలో వ్యర్థ నీటి ఉధృతి మరింతగా పెరిగి పద్మావతినగర్‌లో నివాసం ఉంటున్న వారు అవస్థలు పడే పరిస్థితి. గతంలో ఈ వ్యర్థనీటి కాల్వ నిర్మాణానికి టిటిడినే ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఉమ్మడి శెట్టిపల్లి పంచాయతీలో ఉన్న పద్మావతినగర్ పంచాయతీ విభజన తరువాత మంగళం పంచాయతీలో భాగమయ్యింది. 2022లో పంచాయతీ పాలక వర్గానికి కాల్వ నిర్మాణం

ఆగిన మురుగునీటి కాల్వ నిర్మాణం

చేపట్టాలని స్థానికులు వినతిపత్రం అందించారు. అప్పట్లోనే చంద్రగిరి నియోజకవర్గ ఎంఎల్‌ఎ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాదయాత్రలో భాగంగా పద్మావతినగర్‌కు వచ్చినపుడు కాల్వ నిర్మాణం చేపట్టాలని అడిగారు. వెంటనే 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అయితే హామీ ఇచ్చి నేటికి ఏడాది గడిచింది. కాల్వ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. పంచాయతీలో అధికార పార్టీకి చెందిన వారు రెండు గ్రూపులుగా ఉండటం వల్ల కాల్వ నిర్మాణ పనులు చేపట్టలేదని తెలుస్తోంది. త్వరలో వర్షాకాలం రానుండడంతో మురుగుకాల్వ పొంగిపొర్లి స్థానికులు ఇబ్బంది పడకుండా పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కాలువ నిర్మాణం చేపట్టండి : పి.ధర్మారెడ్డి, పద్మావతినగర్



తిరుమల నుంచి తిరుపతికి తరలించి ఇప్పటికి ఎనిమిది ఏళ్లు గడిచింది. వర్షాలు పడినప్పుడల్లా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. దోమల బెడద అధికంగా ఉంది. ఎవరికి చెప్పుకున్నా మా సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారు. కాలువ నిర్మాణం చేపట్టి స్థానికులకు మేలు చేయండి.

ఇంత నిర్లక్ష్యమా : గోపి, పద్మావతినగర్

కాల్వ నిర్మాణం చేపట్టాలని ఏళ్ల తరబడి అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరుగుతున్నాం. ఇంత నిర్లక్ష్యం చూపడం దారుణం. దోమల బెడదతో, వర్షం వచ్చినపుడు ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే కాల్వ నిర్మాణం చేపట్టాలి.

నామినేషన్లకు ముహూర్తాల వేట

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ

నామినేషన్ల జాతర మొదలయ్యింది.. అయితే అభ్యర్థులు ముహూర్తాల కోసం పురోహితులను సంప్రదించి, మంచిరోజు నామినేషన్ వేయాలని చూస్తున్నారు. 18, 22 తేదీల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయని పురోహితులు చెప్పడంతో ఈరోజు కొంతమంది స్వయంగానూ, కుటుంబసభ్యులతోనూ నామినేషన్లను వేశారు. గురువారం నుంచి ఈనెల 25 గురువారం వరకూ నామినేషన్ల ప్రక్రియ సాగనుంది.

రానున్న అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు తమ పేరు బలాలను చూపించుకుని ఏ రోజు నామినేషన్ వేస్తే మంచిదో అడిగి తెలుసుకుంటున్నారు. నక్షత్రాలు, పేరుబలాలు, తిథులు, ఘడియలు ప్రకారం వారి పేర్ల మీద ఏ రోజు నామినేషన్ వేస్తే బాగుంటుందో చూసుకుని గంటలు నిమిషాలు,

18, 22 తేదీల్లోనే భారీగా ...

సెకన్లతో సహా అదే సమయానికి వేస్తున్నారు. జిల్లాలో ఎక్కువమంది 18, 20, 22, 25 తేదీల్లో నామినేషన్లు వేస్తారని తెలుస్తోంది. నామినేషన్ వేసే రోజే తమ బలాబాలాలను చూపించుకునేందుకు భారీ ర్యాలీలతో వెళ్లి నామినేషన్ వేసే విధంగా జనాన్ని సమీకరించుకునే పనిలోనూ ఉన్నారు. ముఖ్యంగా ఈనెల 22న చాలా బాగుందని, ఉదయం 10.07 గంటలకు, 11.07 నిమిషాలకు సుముహూర్తమని పండితులు సూచించినట్లు సమాచారం. గతంలో గెలుపొందిన సిట్టింగ్ ఎంఎల్‌ఎలు, ఎంపిలకు ఎవరైతే పురోహితులు ముహూర్తాలు పెట్టారో వారి వద్దకు పరుగులు తీస్తున్నారు. ఓడిపోయిన వారు మాత్రం వేరేవారిని చూసుకుంటున్నారు. ఆ రెండు తేదీల్లోనూ నామినేషన్లను దాఖలు చేసే అవకాశం ఉంది.

మొగిలప్ప కుటుంబానికి న్యాయం చేయాలి

ప్రజాశక్తి -పెద్దపంజాణి

మండలంలోని ముత్తుకూరు హరిజన వాడకు చెందిన మొగిలప్ప (60) మద్యం అమ్ముతున్నాడని అనుమానించి తప్పుడు కేసు పెట్టి, తీవ్రంగా కొట్టి, అక్రమంగా కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించి అతని మృతికి కారణమైన పెద్దపంజాణి సిఐ శ్రీనివాసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని గ్రామస్తులు డిమాండ్‌చేశారు. మండలంలో కర్నాటక మద్యం ఏరులై పారుతున్నా కమీషన్లకు, లంచాలకు బానిసైన పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, దళితుడైన మొగిలప్పపై కేసు పెట్టారన్నారు. ఏప్రిల్ 16న మొగిలప్పను కొట్టి, అక్రమంగా కేసు నమోదు చేసి, జైలుకు పంపారన్నారు. దళితసంఘాల ఆధ్వర్యంలో శాంతియుతంగా అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. మృతుని కుటుంబానికి

సిఐపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి

న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు టిఎం మంజునాథ్, బయ్యప్ప, రెడ్డెప్ప, మాధవ, హరిబాబు పాల్గొన్నారు.



(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదాలకు నిలయంగా ఎంఎస్ అగర్వాల్

వలస కార్మికులను పనిలో పెట్టుకోడానికి కార్మిక అధికారుల దగ్గర అనుమతి పొందారో లేదో తెలియదు. వేతనం 18వేలు ఇస్తామని చెబుతున్నారు. ఎంతో ప్రమాదంతో కూడిన పని. పరమేష్‌కుమార్ కుటుంబానికి 25 లక్షలు నష్టపరిహారం అందించాలి. కనీస వేతనం కార్మికులకు 26వేలివ్వాలి. పిఎఫ్, ఇఎస్‌ఐ, సేఫ్టీ పరికరాలు, బోనస్సు, ఇన్స్యూరెన్స్ సౌకర్యం కల్పించారు. జీవో ప్రకారం స్థానికులకే ఉద్యోగాల్లో ఎక్కువమందిని పనుల్లో పెట్టుకోవాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నెల్లూరు వారికి ఫిర్యాదు చేశాం. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ పూర్తిగా సమీక్షించాలని డిమాండ్ చేస్తున్నాం.

స్థానికులకు ఉద్యోగాలివ్వలేదు : పరిసర గ్రామాల ప్రజలు

ఎంఎస్ అగర్వాల్ స్టీలు ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగావకాశం ఇస్తామని చెప్పారు. గ్రామానికి అవసరమైన సౌకర్యాలను వాటర్ ప్లాంట్, మరికొన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. కానీ ఇప్పటివరకూ చేయలేదు. అంతేకాకుండా ఐరన్ తరలించే సమయంలో చీలలు, ఇనుప ముక్కలు దారిలో పడుతుంటాయి. ప్రస్తుతం మనుష్యుల సాయంతో రోజుమార్చి రోజు రహదారిని శుభ్రం చేస్తున్నారు. అలాకాకుండా అయాస్కాంత రోలింగ్ పద్ధతిలో రహదారిని శుభ్రం చేయాలి. యాజమాన్యం చేస్తామని చెప్పడమే తప్ప మా డిమాండ్లను పట్టించుకోవడం లేదు.

ఆర్టీసీ బస్టాండా...? అదెక్కడ..?

తీసుకెళ్లినా ఫలితం శూన్యం అని ప్రయాణికులు వాపోతున్నారు. బస్టాండ్ నిరుపయోగంగా ఉన్నా, ఎపిఎస్‌ఆర్‌టిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్‌ను గుత్తేదారులు బస్టాండ్ స్థలాన్నీ ఆక్రమించుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఇకనైనా చంద్రగిరి బస్టాండ్‌ను ఉపయోగంలోకి తెచ్చి టౌన్ సర్వీసులు నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

టౌన్ సర్వీస్‌లను పునరుద్ధరించాలి : మణికంఠ, పండ్ల వ్యాపారి, చంద్రగిరి

చంద్రగిరి - రేణిగుంట మధ్య బస్సు సర్వీసులను పునరుద్ధరించి, ఆర్టీసీ బస్టాండ్‌ను ఉపయోగంలోకి తీసుకురావాలి. టౌన్ సర్వీసులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం. ఆర్టీసీ అధికారులు స్పందించి టౌన్ సర్వీసులు నడపాలి.

బస్టాండ్‌ను ఉపయోగంలోకి తేవాలి: రోహిత్, ప్రైవేట్ ఉద్యోగి, చంద్రగిరి

ప్రయాణికుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్టాండ్ గత ఐదేళ్లుగా నిరుపయోగంగానే ఉంది. బస్టాండ్‌ను అభివృద్ధి చేసి బస్సు సర్వీసులను పునరుద్ధరించేలా ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకోవాలి. బస్సులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నాం.

టౌన్ సర్వీసుల్లేక ఇక్కట్లు :ఎ.ధనమ్మ, గృహిణి, చంద్రగిరి

బస్టాండ్ ఉంది. ఏం లాభం. బస్సులు మాత్రం లేవు. చంద్రగిరి నుంచి తిరుపతికి వెళ్లడానికి ఆర్టీసీ బస్సులు లేక ఆటోలనే ఆశ్రయిస్తున్నాం. ఈ ఆటోలలో వెళితే ఎక్కడ ఏం జరుగుతుందోననే భయం. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని ప్రయాణించాల్సిందే.

పరిశీలిస్తాం : చంగల్‌రెడ్డి, ఆర్‌ఎం, తిరుపతి

చంద్రగిరి - రేణిగుంట మధ్య ఎపిఎస్‌ఆర్‌టిసి టౌన్ సర్వీసు బస్సులు లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్న మాట వాస్తవమే. చంద్రగిరి బస్టాండ్‌ను పరిశీలించి, బస్సు సర్వీసులు పునరుద్ధరించడానికి చర్యలు తీసుకుంటాం.

ఎలక్ట్రాల్ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): ఎర్రచందనం అక్రమ రవాణాను అడ్డుకోవడానికి టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిత్యం అడవుల్లో విధులు నిర్వహిస్తున్నారని, ప్రస్తుత నేపథ్యంలో భానుడి ప్రతాపంతో విధుల్లో డీహైడ్రేషన్ కాకుండా సిబ్బందికి ఆటకం కలగకుండా వారి ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రాల్ ప్యాకెట్ల పంపిణీ చేశామని టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ తెలిపారు. గురువారం తిరుపతి నగర పరిధిలోని కపిలతీర్థం వద్ద గల టాస్క్ ఫోర్స్ కార్యాలయ ఆవరణలో సిబ్బందికి ఎలక్ట్రాల్ ప్యాకెట్ల పంపిణీ చేశారు. డీఎస్పీ చెంచుబాబు, ఆపరేషన్స్ ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సిఐ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐలు పాల్గొన్నారు.

అదుపుతప్పి గోడను ఢీకొన్న కారు

బాలుడు మృతి

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం: అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న కటురాయి దిమ్మను కారు ఢీకొనడంతో బాలుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ఐ రాజకుల్లాయప్ప కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని ఎస్ఆర్ పురం వడ్డీ గుడిసెలు గ్రామానికి చెందిన పెద్దబ్బ కుమారుడు గగన్ (7) తన మామయ్య బుజ్జి బాబుతో తిరుపతికి వెళ్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా నెలవాయి ఇండో జర్మన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎదురుగా చిత్తూరు- పుత్తూరు జాతీయ రహదారి పక్కన ఉన్న కట్టురాయి దిమ్మను కారు అదుపుతప్పి బలంగా ఢీకొనడంతో గగన్ అక్కడికక్కడే మతిచెందాడు. ఇద్దరికీ తీవ్రగాయాలు కావడంతో 108 వాహనం ద్వారా చీలాపల్లి సిఎంసి ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజకుల్లయప్ప తెలిపారు.

చిన్నారి మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లిదండ్రులు

విద్యుత్ తీగలు తగిలి ఏనుగు మృతి

ఏనుగు మృతదేహాన్ని పరిశీలిస్తున్న డిఎఫ్ఓ

ప్రజాశక్తి- గంగవరం: వేటగాళ్లు అడవి జంతువుల కోసం వేసిన విద్యుత్ తీగలు తగడంలో ఓ ఏనుగు మృతిచెందిన సంఘటన గురువారం మండలంలో చేటుచేసుకుంది. మండలంలోని కల్లుపల్లి పంచాయతీ బూడిదపల్లి గ్రామానికి చెందిన లక్ష్మయ్యకు చెందిన పొలంలో గుర్తు తెలీని వ్యక్తులు అడవి పందులు, జింకలను వేటాడటానికి ఏర్పాటు చేసిన విద్యుత్ తీగల్లో చిక్కుఉన్న సుమారు 20 సంవత్సరాల వయస్సు గల మగ ఏనుగు మరణించింది. విషయం తెలుసుకున్న డిఎఫ్ఓ, పలమనేరు ఫారెస్టు రేంజర్, విద్యుత్ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

రైలు నుంచి జారీ పడి మహిళ మృతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్: గూడూరు పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో ఉత్తరయార్డు వద్ద రైలు నుంచి ఓ మహిళ జారిపడి మృతిచెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. రైల్వే ఎస్ఐ కొండప నాయుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుమారు 35 సంవత్సరాల వయస్సు గల గుర్తు తెలీని మహిళ, రైల్లో ప్రయాణిస్తూ ప్రమాదవశాత్తు జారి పడటం వలన అక్కడిక్కడే మరణించినట్లు తెలిపారు. ఈ ప్రమాదంపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి వివరాలు తెలియాల్సి ఉందన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ

ఇద్దరు మృతి

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండలంలోని లేపల్లి వద్ద ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాల ఢీకొన్న ప్రమాదంలో ఎస్ఆర్ పురం మండలం 49 కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన గణేష్ (28), జీడి నెల్లూరు మండలం వరదరాజపురం గ్రామానికి చెందిన చిన్నబ్బా (55) ఇద్దరు మృతి చెందారు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశుగ్రాసం కట్ చేస్తూ... బాలుడి వేళ్లు కట్

ప్రజాశక్తి- ఎస్ఆర్ పురం: మండలంలోని నెలవాయి పంచాయతీ అనంతరాజపురం కొండేపల్లి గ్రామంలో సంజీవరెడ్డి కుమారుడు జగన్నాథం గురువారం ఉదయం పాడి పశువులకు గడ్డి కోసే యంత్రంలో పశుగ్రాసం కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు యంత్రంలోకి చేయి వెళ్లిపోవడంతో 5వేళు పూర్తిగా కటైపోయాయా. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి నుండి చీలాపల్లి సిఎంసికి తరలించారు. ప్రస్తుతానికి బాలుడి పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో వైసిపి

ప్రజాశక్తి -కోట: మండలంలోని కోట పంచాయతీ పరిధిలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ వైసిపి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి గూడూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళి తనయుడు మేరిగ రేవంత్ చక్రవర్తి పాల్గొన్నారు. మండలంలోని నార్త్ గిరిజన కాలనీ, దళితవాడ, పల్లగుంట, మహాలక్ష్మమ్మ వీధి, కర్నాల వీధి, తూర్పువీధిలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయడానికి ఎంపీగా నిలిచిన మద్దిల గురుమూర్తి, గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళిలను గెలిపించాలని కోరారు. వైసీపీ మండల కన్వీనర్ పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, ఎంపీటీసీ షేక్ మొబీన్ బాష, సర్పంచ్ ఇండ్ల వెంకట రమణమ్మ పాల్గొన్నారు.

రాష్ట్ర నిధులు రూపాయి అయినా భూమన తెచ్చారా?

ఆరణి శ్రీనివాసులు

ప్రజాశక్తి- తిరుపతి సిటీ : తిరుపతి అభివృద్ధిపై భూమన కరుణాకర్ రెడ్డీ, అభినయ్ రెడ్డీలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని తెలుగుదేశం, బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. తిరుపతి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి అయినా తెచ్చారా అని ఆయన ప్రశ్నించారు. నగరంలోని 13, 14, 15 డివిజన్లలో ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పవన్ కళ్యాణ్ ఆలోచనాధోరణి, చంద్రబాబు నాయుడు అనుభవం, ప్రధానమంత్రి మోదీ అభివృద్ధి మంత్రం చూసి తనని ఎమ్మెల్యేగా, తిరుపతి పార్లమెంట్‌కు బిజెపి వరప్రసాద్‌ని గెలిపించాలని ఓటర్లను కోరారు. టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం జరిగింది. ఆయన మాట్లాడుతూ ఐదేళ్ల వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో స్మార్ట్ సిటీ పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 270 కోట్లు మినహా ఒక్క రూపాయి తెచ్చి పలానా అభివృద్ధి చేశామని తండ్రి కొడుకులు చెప్ప గలరా అంటూ ఆయన ప్రశ్నించారు. ఈ నిధులను కూడా ప్రభుత్వ ఖాతాకు మళ్లించి విమర్శలు రాగానే విడుదల చేసింది నిజం కాదా అనిదే చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులకు నెల నెలా ఇచ్చే జీతాలను సక్రమంగా ఇవ్వడం లేదని, జీతాలు ఇవ్వలేని అబ్బా కొడుకులు అభివృద్ధిపై మాట్లాడే హక్కు లేదని ఆయన మండిపడ్డారు. టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, ఊక విజయ్ కుమార్, పులిగోరు మురళీ, ఆర్సీ మునికృష్ణ, చినబాబు, దంపూరి భాస్కర్ యాదవ్, కృష్ణ యాదవ్, కరాటే చంద్ర, మహేష్ యాదవ్, మునిరామయ్య, సుబ్బు యాదవ్ పాల్గొన్నారు.

NOTICE U/O 21 RULE 54 (A) C.P.C.
IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE:: PUTTUR
O.E.P.No.43/2021
O.S.No. 115/2008

Between:
M.R. JAGANADHAM @ JAGANADHAM MUDALIAR ...**Decree Holder**
And
J. NARAYANA REDDY...**Judgment Debtor**

NOTICE TO THE JUDGEMENT DEBTOR
Hg: 3-5-2024

To
J. NARAYANA REDDY S/o J. Munaswamy Reddy, Hindu, aged about 55 years, Business, Cultivation residing at Alapakam Village & Post, Vijaya Puram Mandalam, Chittoor District. A.P.

Sir, Please take notice that the above case OE.P.No.43/2021 in O.S.No.115/2008 is posted for your appearance on.3-5-2024. If you have got any objection you may appear before this court at 10-30A.M. On either in person or through an advocate and file your objection. If you fail to do so, the matter will be decided exparte.

V.M. NARENDRA KUMAR, B.A., B.L..
M.J. JAGADEESAN, B.Com., LLB..
V.M.N. KUMAR, B.COM., LLB.,
G. GURUNATH, LLB.,
ADVOCATES FOR DECREE HOLDER
DOOR NO.11/107, N.G.O. COLONY, PUTTUR/NAGARI.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE PUTTUR.
O.E.P. No.13/2019
O.S. No. 109/2017.

BETWEEN:-
S. Venkatappa Naidu (Died) and others ...**D.H.RS/PLAINTIFFS.**
AND
K. Chendra Babu and others ...**J.D.RS/DEFENDANTS.**

NOTICE TO J.D.R No. 1

K.Chendra Babu, S/o Late. K. Chengama Naidu, Hindu, aged about 32 years, cultivation, residing at Gerika Chenu Palli Village, G.R. Palle post, Ramachandra Puram Mandal, Tirupati Dist. ...**J.D.R No. 1**

Please take notice that, the above case was filed by the DHR's against you for recovery of amount in the above court and same is posted on: 22.04.2024. Hence both of you are here by directed to attend before the above court at about 10-30 A.M. either by person or through Advocate. Otherwise the above case will be decided an exparty.
Hg. date: 22.04.2024

SRI. G. RAJA REDDY, B.Com, LL.B.
SRI. P.KUMARVEL, B.Com, LL.B.
ADVOCATES. TIRUPATI/PUTTUR
CELL NO.9441304099,7989323277

IN THE COURT OF THE I ADDL. CIVIL JUDGE(JUNIOR DIVISION),CHITTOOR
O.S.No. 703 of 2022

Between:
Canara Bank,Bangarupalyam Branch Rep by its Branch Manager ... Plaintiff
And:
G.Haritha and others ...Defendants

SUIT SUMMONS TO 1ST DEFENDANT

To
Smt G.Haritha, W/o G.Naveen Kumar
D.No.2-90,T.Venkatapuram Village,
Perumallapalli Post,
Bangarupalyam Mandal,Chittoor District

Sir,
Please take that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to 26.04.2024 for your appearance. If you have got any objections you may appear on **26.04.2024 at 10.30 A.M** either in person or through an Advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

Sd/-M.SUBRAMANYAM REDDY
Advocate for the Plaintiff
Chittoor, Dt.18-04-2024

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore
O.S.No. 535 / 2022

Canara Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
1. Mukkasa Muralidhara Naidu
2. D.S.L. Narayana Rao - Defendants

Notice

To,
D1. Mukkasa Muralidhara Naidu,
S/o **Nageswara Rao,**
residing at D.No.15/211, Nehru Nagar, Gudur Town, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే13-05-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No. 1 OF 2022
O.S. No. 214 OF 2017

V.P. Panduranga Reddy...Petitioner/Plaintiff
Vs.
Avilala Munaswamy & others ....Respondents/Defendants

NOTICE TO RESPONDENT No.1, 7, 9 and 10

To
RI: Avilala Munaswamy. S/o. A. Munaswamy. Residing at Door No. C11. Vaikuntapuram, Tirupati, Tirupati District
R7: Rachetty Munaswamy, S/o. R. Seetharamaiah, Residing at Door No. 1-2-216/A, Upstairs, Prakasham Road, Tirupati, Tirupati District.
R9: J. Dhanalakshmi, W/o. Jayakumar, Residing at Door No. B8, Vaikuntapuram, M.R. Palli, Tirupati, Tirupat District.
R10: Vattaluru Saikishore Reddy. S/o. V. Subramanyam Reddy. Residing at Door No. 19-41-55/1114, Upstairs, Kennady Nagar, Tirupati, Tirupati District.

Sir,
Please take notice that the petitioner/plaintiff filed the above I.A. No. 1 of 2022 against the respondents/defendants and the above I.A. is posted to 25-04-2024 for your appearance. If you have got any objection you may appear on 25-04-2024 at 10-30 AM either in persons or through your counsel. In the event of your failure, the matter will be decided exparte.

Sri. P.SUBRAMANYAM RAJU
Sri. P.V. YUVARAJ
Advocates - Tirupati

IN THE COURT OF THE IV ADDITIONAL DISTRICT JUDGE :: TIRUPATI
I.A. No. 2 OF 2022
O.S. No. 214 OF 2017

V.P. Panduranga Reddy...Petitioner/Plaintiff
Vs.
Avilala Munaswamy & others ....Respondents/Defendants

NOTICE TO RESPONDENT No.1, 7, 9 and 10

To
RI: Avilala Munaswamy. S/o. A. Munaswamy. Residing at Door No. C11. Vaikuntapuram, Tirupati, Tirupati District
R7: Rachetty Munaswamy, S/o. R. Seetharamaiah, Residing at Door No. 1-2-216/A, Upstairs, Prakasham Road, Tirupati, Tirupati District.
R9: J. Dhanalakshmi, W/o. Jayakumar, Residing at Door No. B8, Vaikuntapuram, M.R. Palli, Tirupati, Tirupat District.
R10: Vattaluru Saikishore Reddy. S/o. V. Subramanyam Reddy. Residing at Door No. 19-41-55/1114, Upstairs, Kennady Nagar, Tirupati, Tirupati District.

Sir,
Please take notice that the petitioner/plaintiff filed the above I.A. No. 2 of 2022 against the respondents/defendants and the above I.A. is posted to 25-04-2024 for your appearance. If you have got any objection you may appear on 25-04-2024 at 10-30 AM either in persons or through your counsel. In the event of your failure, the matter will be decided exparte.

Sri. P.SUBRAMANYAM RAJU
Sri. P.V. YUVARAJ
Advocates - Tirupati

ప్రజాశక్తి
www.prajasakti.com
చిత్తూరు - తిరుపతి
శుక్రవారం 19 ఏప్రిల్ 2024

ఇండియా కూటమి అభ్యర్థి వేమయ్యను గెలిపించండి

సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన కాంగ్రెస్ పార్టీ గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమయ్య గెలుపుకు కృషి చేయాలని సిపిఎం నాయకులు కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పార్టీ సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్ మాట్లాడుతూ దేశంలో బిజెపి అరాచకపాలన సాగుంతుందని, ఆ పాలనకు ముగింపు పలకాలంటే ఇండియా కూటమని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమయ్యను గెలిపించాలని కోరారు. సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు బివి. రమణయ్య, కార్యదర్శి సురేష్, బి.చంద్రయ్య, కెవిపిఎస్ నాయకులు ఎ.ప్రసాద్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వేమయ్య

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

ఎస్పీ మణికంఠ చందోలు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

తొలిరోజు నామినేష్ల స్వీకరణ సందర్భంగా జిల్లా ఎస్పీ చిత్తూరు, పలమనేరు, బంగారుపాళ్యం ప్రాంతాల్లో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఇందులో భాగంగా పోలీస్ నోడల్ అధికారులకు నామినేషన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన భద్రతను పర్యవేక్షించారు. శాంతి భద్రతలకు బంగం కలిగించే ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగినచర్యలు చేపట్టాలని సూచిస్తూ ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే వారి పైన కఠినమైన చర్యలు తీసుకోవడంలో వెనకాడకూడదని ఆదేశాలు జారీ చేశారు. బంగారుపాళ్యం పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ పోలీసుస్టేషన్ నిర్వహణ, సిబ్బంది పనితీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్, వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్లను వెంటనే బైండోవర్ చేసి, వారి కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టాలని, నాన్ బెయిలబుల్ వారెంట్లను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. చెక్‌పోస్ట్‌ల వద్ద 24గంటలు వాహనాల తనిఖీ చేయడం జరుగుతుందని తెలిపారు.

నామినేషన్ల ప్రక్రియను పరిశీలిస్తున్న ఎస్పీ

ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చిత్తూరు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సగిలి షన్మోహన్ బుధవారం ఎన్నికల నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. జిల్లాలోని ఒక పార్లమెంట్, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు చిత్తూరు, పుంగనూరు, నగరి, జీడి నెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ బుధవారం విడదల చేశారు. నామినేషన్ల స్వీకరణ బుధవారం నుండీ ప్రారంభమైంది. జిల్లా కేంద్రంలో టిడిపి పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు, ఎంఎల్ఏ అభ్యర్థి గురజాల జగన్మోహన్ ఎలాంటి మంది మార్బలం లేకుండా పార్టీ నాయకులతో చిత్తూరు ఎంపి స్థానానికి ఒక సెట్ నామినేషన్, గురజాల జగన్మోహన్ రెండు సెంట్ల నామినేషన్లు వేశారు.

- మొదటి రోజునామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- చిత్తూరు జిల్లాలో 12 అసెంబ్లీ..
- ఎంపి 1, స్వతంత్రులు 2
- తిరుపతి జిల్లాలో 16 అసెంబ్లీ..
- ఎంపి 1, స్వతంత్రులు 6 నామినేషన్ల దాఖలు

మోగిన ఎన్నికల నగరా..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సార్వత్రిక ఎన్నికలు– 2024కు సంబంధించి జిల్లాలో మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సజావుగా ప్రారంభం అయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.షణ్మోహన్ తెలిపారు. కేంద్ర ఎన్నికల కమీషన్ సార్వత్రిక ఎన్నికలు – 2024 నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో.. గురువారం ఉదయం జిల్లాలో నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం అయిందన్నారు. చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి జిల్లా ఎన్నికల అధికారి, చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిగా తన ఛాంబర్‌లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లాలోని 7 అసెంబ్లీ స్థానాల్లో ఆర్వోలు నోటిఫికేషన్ విడుదల చేయగా.. ఉదయం 11 గంటలకు ప్రారంభైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగిందన్నారు. నియోజకవర్గాల వారీగా మొదటి రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసిన వివరాలను వెల్లడించారు.

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో బుధవారం నుండీ పార్లమెంట్, అసెంబ్లీ స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులను నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలిరోజు రెండు ప్రధాన పార్టీలు తెలుగుదేశం గురజల జగన్మోహన్, వైసిపి నుంచి విజయానందరెడ్డి, పార్లమెంట్‌కు టిడిపి అభ్యర్థి దగ్గమళ్ల ప్రసాద్‌రావు నామినేషన్లు జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులకు అందజేశారు. నామినేషన్ల స్వీకరణ ఈనెల 25వ తేదీ మధ్యహ్నం మూడు గంటల వరకు స్వీకరించనున్నారు. 26న నామినేషన్ల స్క్రూటినీ నిర్వహిస్తారు. 29న నామినేషన్ల ఉపసంహరణ మే 13న పోలింగ్, జూన్ 4న ఓటర్ల లెక్కింపు చేపట్టనున్నారు. బుధవారం నుంచి ఎన్నిక కోడ్ అమలు చేయనున్నారు. బుధవారం నుంచి నామినేషన్ వేసే వ్యక్తులు చేసే ప్రతిపైసా ఎన్నికల ఖర్చుల్లో జమకానుంది. నామినేషన్ల విషయానికొస్తే చిత్తూరు పార్లమెంట్‌కు నామినేషన్లు జిల్లా కలెక్టరేట్ కలెక్టర్ ఎదుట సమర్పించాలి. అసెంబ్లీకి సంబంధించి ఆయా ప్రాంతాల్లో జిల్లా ఎన్నికల అధికారి నిర్దేశించిన మేరకు నామినేషన్ పత్రాలను సమర్పించాల్సి ఉంటుంది. లోక్‌సభ అభ్యర్థి రూ.25 వేలు, శాసనసభ అభ్యర్థి రూ.10 వేలు ధరావత్తు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఇందులో 50శాతం చెల్లిస్తే సరిపోతుంది. నామినేషన్ పత్రాల దాఖలు ప్రక్రియతో పాటు అభ్యర్థుల ఊరేగింపులు సైతం సీసీ కెమెరాల్లో చిత్రీకరించనున్నారు.

మొదటిరోజు నామినేషన్ దాఖలు...

చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గం
1. దగ్గుమళ్ల ప్రసాద్ రావు (తెలుగుదేశం పార్టీ)

పుంగనూరు అసెంబ్లీ నియోజకవర్గం
1.చల్లా రామచంద్రా రెడ్డి (తెలుగుదేశం పార్టీ)
2. చల్లా పూజా రెడ్డి (తెలుగుదేశం పార్టీ)
3. జి.మురళి మోహన్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్)
4. కాందాడి షేక్ అన్వర్ బాషా - సోషల్ డెమోక్రాటిక్ పార్టీ

నగరి అసెంబ్లీ నియోజకవర్గం
1.జి.భాను ప్రకాష్ - తెలుగుదేశం పార్టీ

గంగాధర నెల్లూరు అసెంబ్లీ నియోజకవర్గం
1. ఉరుసుపాటి పద్మనాభం - స్వతంత్ర అభ్యర్థి
2. గాంధీ రత్నవేలు - తెలుగుదేశం పార్టీ

చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం
1. ఎంసి.విజయనంద రెడ్డి - యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
2. జి.సి.జగన్ మోహన్ - తెలుగుదేశం పార్టీ

పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గం
ఎటువంటి నామినేషన్ దాఖలు కాలేదు

పలమనేరు అసెంబ్లీ నియోజకవర్గం
1. ఎన్. వెంకటే గౌడ్ - యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
2. ఎన్. పావని - యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ

కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం
ఎటువంటి నామినేషన్ దాఖలు కాలేదు..

జిల్లా కేంద్రంలోని చిత్తూరు పార్లమెంటుతో పాటు, అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయాల్లో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు నామినేషన్స్ వెరిఫికేషన్ కౌంటర్, సెక్యూరిటీ డిపాజిట్ కౌంటర్‌లో అన్ని సదుపాయాలను సంబంధిత ఎన్నికల అధికారులు కల్పించారు. నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ఆర్వో కార్యాలయాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేపట్టడం జరిగింది.

అభ్యర్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- అభ్యర్థులు 13 రకాల ధ్రువపత్రాలు తీసుకురావాలి
- లోకసభ స్థానానికి పోటీచేసే అభ్యర్థులు ఫాం- 2ఎ.
- శాసనసభ అభ్యర్థి ఫాం-2బిలో దరఖాస్తు చేయాలి.
- నిర్ణీత తేదీల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు.
- ప్రభుత్వ సెలవు రోజుల్లో నామినేషన్ పత్రాలు స్వీకరించబడవు.
- అభ్యర్థులు గరిష్టంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయవచ్చు. ఆయా పత్రాలను సంబంధిత రిటర్నింగ్ అధికారి (ఆర్వో)కి, ఏఆర్వోకి మాత్రమే ఇవ్వాలి. అభ్యర్థి తన నామినేషన్ పత్రాలు నేరుగా కానీ తన ప్రతిపాదకుడు (ప్రపోజర్) ద్వారా కానీ సమర్పించవచ్చు.
- నామినేషన్ పత్రాలతో పాటు కొత్త బ్యాంకు ఖాతా వివరాలు ఇవ్వాలి. రెండు కంటే ఎక్కువ స్థానాల్లో నామినేషన్లు వేయడం కుదరదు. నామినేషన్ దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా మూడు వాహనాలకే అనుమతిస్తారు. అభ్యర్థి సహా అయిదుగురినే ఆర్వో కార్యాలయంలోకి అనుమతిస్తారు. అన్ని నియోజకవర్గాల్లో హెల్ప్ డెస్కు అందుబాటులో ఉంటాయి.
- సువిధ యాప్ ద్వారా అభ్యర్థులను బలపరిచేవారు నామినేషన్ దాఖలు చేసినా వాటి పత్రాలను ఆర్వోకి భౌతికంగా ఇవ్వాలి.
- ఫారం-26 ద్వారా అఫిడవిట్ సమర్పించాలి. దాని స్టాంప్ పేపర్ విలువ రూ.100 లేదా అంత కంటే ఎక్కువ ఉండాలి. ఈ-స్టాంప్ కూడా వినియోగించవచ్చు.
- అభ్యర్థి నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన నాటి నుంచి అతని వ్యయాన్ని లెక్కిస్తారు.

నామినేషన్ల పర్వం

నామినేషన్ తరువాత విజయ చిహ్నం చూపుతున్న గురజాల జగన్మోహన్

నమ్మకం ఉంచండి.. అభివృద్ధి చేస్తా...

ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్

చిత్తూరుఅర్బన్: ప్రజలు తమ అమూల్యమైన ఓట్లతో తనను ఆశీర్వదించి గెలిపిస్తే చిత్తూరు నియోజకవర్గాన్ని ఉన్నతస్థాయిలో అభివద్ధి పథంలో నడిపిస్తానని ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన చిత్తూరు కలెక్టరేట్లో రెండు సెట్లు నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలతతో కలిసి రిటర్నింగ్ అధికారి పులి శ్రీనివాసులకు నామినేషన్ పత్రాలను అందజేశారు.

రాసి పెట్టుకోండి గెలిచేది నేనే..!

అట్టహాసంగా బొజ్జల సుధీర్ రెడ్డి నామినేషన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

రాసి పెట్టుకోండి..! రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేది నేనే..! బై బై జగన్.. బై బై మధు అంటూ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మీడియా ముఖంగా అన్నారు. గురువారం ఆయన ఎన్డీఏ కూటమి తరపున శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలు సందర్భంగా ఊరందరు నుంచి శ్రీరామ్ నగర్ మీదుగా పట్టణ నాలుగు మాడవీధుల గుండా భారీ ర్యాలీగా రిటర్నింగ్ అధికారి కార్యాలయం వరకు చేరుకున్నారు. ఉదయం 11:15 నిమిషాలకు రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి ఎదుట తన నామినేషన్ దాఖలు చేశారు. సుధీర్ రెడ్డి వెంట మాజీ ఎమ్మెల్యే ఎస్‌సివి నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఉన్నారు. సుధీర్ రెడ్డికి ప్రత్యామ్నాయంగా ఆయన సతీమణి బొజ్జల రిషితా రెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు.

అభివృద్ధి చేశాను.. మరోసారి ఆదరించండి..

ఎమ్మెల్యే వెంకటే గౌడ నామినేషన్ దాఖలు

ప్రజాశక్తి- వి కోట, పలమనేరు: మొదటి రోజు గురువారం పలమనేరు వైసిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా వెంకటే గౌడ నామినేషన్ దాఖలు చేశారు. ఉదయం కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీగా ఆర్‌డిఓ కార్యాలయానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, జెడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులతో కలిసి నామినేషన్ పత్రాలను ఆర్డీవో మనోజ్‌రెడ్డికి అందజేశారు. మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి చేతల ప్రభుత్వంగా ప్రజల చేత మన్ననలను పొందుతున్న ప్రభుత్వాన్ని మరల ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆర్‌వి సుభాష్ చంద్రబోస్, హేమంత్ కుమార్ రెడ్డి, మండి సుధా, ఆకుల గజేందర్, బైరెడ్డిపల్లి కష్ణమూర్తి, రెడ్డప్ప, గణేష్ యాదవ్, గిరిజా రెడ్డి, ఎంపీపీ యువరాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో డాక్టర్ థామస్

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని జక్కదొన పంచాయతీలోని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వి.ఎం.థామస్ గురువారం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఈసందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు థామస్‌కు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం థామస్ ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన సూపర్ 6 పథకాలు, అందజేసిన సంక్షేమ పథకాలను గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. తనను ఎమ్మెల్యేగా గెలిపించాలిని విజ్ఞప్తి చేశారు.

'సంక్షేమ పథకాలే మా బలం' : విజయానందరెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

ఐదేళ్లపాటు జగన్మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే తమ పార్టీకి విజయాన్ని అందిస్తాయని చిత్తూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేసన్ వేసిన ఎంసి విజయానందరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక గంగినేని చెరువు నుండీ కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి కలెక్టరేట్‌లో తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఎంపి రెడ్డప్ప, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విజయానంద రెడ్డికి మద్దతుగా...

ఎస్‌ఆర్ పురం: చిత్తూరు వైఎస్‌ఆర్పిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంసి. విజయానందరెడ్డి నామినేషన్ నేపథ్యంలో సొంత పంచాయతీ అయినా 49 కొత్తపల్లి మిట్ట నుంచి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. స్థానిక సర్పంచ్ డి.వి.డిల్లయ్య బలిజ సంఘ అధ్యక్షులు విజయబాబు ఆధ్వర్యంలో విజయానంద రెడ్డికి మద్దతుగా నిలిచారు. కోటిరెడ్డి, బాబు, గోవింద రెడ్డి, రిటైర్డ్ టీచర్ దొరస్వామి, దామోదరం, రమేష్ పాల్గొన్నారు.

తిరుపతి జిల్లాలో..

అత్యధికంగా 6మంది ఇండిపెండెంట్‌లు నామినేషన్లు వేయగా వైసీపీ నుంచి నలుగురు, టీడీపీ నుంచి ముగ్గురు, కాంగ్రెస్ ఒకటి, భారత చైతన్య యువజన పార్టీ నుంచి ఒకటి చొప్పున నామినేషన్లు దాఖలైయ్యాయి.

నామినేషన్లు వేసిన అభ్యర్థులు వీరే..

తిరుపతి పార్లమెంటు స్థానానికి..
1. విజయకుమార్. లిబరేషన్ కాంగ్రెస్స్ పార్టీ
తిరుపతి పార్లమెంటు

తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం
1. భూమన అభినయ్ రెడ్డి,
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
2. పెంచల ప్రసాద్ వసిలి, ఇండిపెండెంట్
3. కృష్ణ చైతన్య, ఇండిపెండెంట్
4. బండ్ల చంద్రశేఖర్, ఇండిపెండెంట్
5. నవీన్ బృంగి, ఇండిపెండెంట్
6. పాపిరెడ్డి గారి సోమశేఖర్ రెడ్డి
ఇండిపెండెంట్
7. సోడిశెట్టి నరేష్, ఇండిపెండెంట్

సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గం
1. కిలివేటి సంజీవయ్య
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి

వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గం
1. నేదురమల్లి రామ్ కుమార్ రెడ్డి
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా

చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గం
1. వెంకట మని ప్రసాద్ పులివర్తి, తెలుగుదేశం పార్టీ

శ్రీకాళహస్తి అసెంబ్లీ నియోజకవర్గం
1. బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తెలుగుదేశం
2. రిషిత రెడ్డి బొజ్జల, తెలుగుదేశం పార్టీ
3. కె.దినడ్ బాబు, భారత చైతన్య యువజన పార్టీ

సత్యవేడు అసెంబ్లీ నియోజకవర్గం
1. నూక తోటి రాజేష్,
యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ
2. బాల గురవం బాబు,
ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ

పుంగనూరులో 4 నామినేషన్లు



ప్రజాశక్తి- పుంగనూరు: శాసనసభ సార్వత్రిక ఎన్నికలకు నామినేషన్లు పర్వం గురువారం నుండి ప్రారంభమైంది. తెలుగుదేశం పార్టీ చల్లా రామచంద్రారెడ్డి, చల్ల రామచంద్ర రెడ్డి కుమార్తె చల్ల పూజారెడ్డి, ఇండియా కుటమి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మురళీమోహన్ యాదవ్, సోషల్ డెమొక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా పార్టీ అభ్యర్థిగా కందాడి షేక్ అన్వర్ బాష నామినేషన్లను రిటర్నింగ్ అధికారి మధుసూదన్ రెడ్డి అందజేశారు. ఎస్‌డిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముస్లిం మహిళలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

పులివర్తి వెంకటమణి ప్రసాద్ నామినేషన్

ప్రజాశక్తి- రామచంద్రపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పులిపర్తి వెంకటమణి ప్రసాద్ (నాని) గురువారం నామినేషన్ వేశారు. గురువారం ఉదయం 11.30గంటలకు తిరుపతి ఆర్డీవో ఆఫీసులో ఒక సెట్టు నామినేషన్ పత్రాలను చంద్రగిరి నియోజకవర్గ ఎన్నికల అధికారి నిశాంత్ రెడ్డికి అందజేశారు. ఆయన వెంట పులివర్తి సుధారెడ్డి, ఏ.ఈశ్వర్ రెడ్డి, ఏ.మధు నాయుడు ఉన్నాయి.

కుప్పంను జగన్‌కు కానుకగా ఇద్దాం : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - శాంతిపురం

కుప్పం నియోజకవర్గంలో అభ్యర్థి ఎంఎస్ భరత్‌ను గెలిపించుకుని, జగన్‌కు కానుకగా ఇద్దామని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కుప్పం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శాంతిపురం, కుప్పం మండలాల్లో బహిరంగసభల్లో పాల్గొన్నారు. మే 13న జరగనున్న పోలింగ్‌లో చంద్రబాబును ఓడించి వైసిపి జెండా ఎగరాలని పిలుపునిచ్చారు. హంద్రీనీవాను నియోజకవర్గ ప్రజలకు అందించామని, యల్లో మీడియా ఫేక్ న్యూస్ రాస్తోందన్నారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబునాయుడని అన్నారు.

సంజీవయ్య నామినేషన్...

ప్రజాశక్తి- సూళ్లూరుపేట

సూళ్లూరుపేట వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా కిలివేటి సంజీవయ్య మొదటి సెట్ నామినేషన్ పత్రాలను ఎన్‌డిసిసిబి ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, టిటిడి బోర్డు మాజీసభ్యులు వేనాటి రామచంద్రారెడ్డి, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి కట్టా సుధాకర్ రెడ్డి, ఓజిలి మండల సీనియర్ నాయకులు సుబ్బారావు యాదవ్‌తో కలిసి రిటర్నింగ్ అధికారి చంద్రమునికి అందజేశారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం ఓటు వేయండి

ఎంపి అభ్యర్థి దగ్గమళ్ళ ప్రసాద్‌రావు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్:

రాష్ట్ర అభివృద్ధికోసం ఓటు వేసి తెలుగుదేశం పార్టీకి విజయం చేకూర్చాలని ఎంపి అభ్యర్థి దగ్గమళ్ళ ప్రసాద్‌రావు కోరారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు నాయుడు మరోమారు ముఖ్యమంత్రి కావాలన్నారు. చిత్తూరు ప్రజలను తనను ఎంతో ఆదరిస్తున్నారని విజయం సాధించడం ఖాయమన్నారు. యువత ఉపాధి, యునివర్శిటి ఏర్పాటు కొత్త పరిశ్రమలకు ప్రోత్సహం ఇవ్వనున్నట్లు తెలిపారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్‌రావు

అట్టహాసంగా గాలి భాను ప్రకాష్ నామినేషన్

నగరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన, బిజెపి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ గురువారం ర్యాలీగా బయలుదేరి ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు చేరుకొని నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నగరి నియోజకవర్గంకు రోజా చేసిన అభివద్ధి శూన్యం అన్నారు. ల్యాండ్, మైన్, వైన్‌ను దోచుకోవడం తప్ప చేసింది ఏమీ లేదన్నారు. కొండలు, గుట్టలు, చెరువులు, చివరికి మట్టి కూడా వదలేదని నగరిలో చివరికి మిగిలింది బోడి కొండలు అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ఆరాచాక పాలనకు చరమ గీతం పాడడం ఖాయం అన్నారు. తన నామినేషన్‌కు తరలి వచ్చిన జనసందోహం చూస్తే నగరిలో టిడిపి కంచ కోటపై టిడిపి జెండా ఎగరేయడం తథ్యం అన్నారు.

కలెక్టరేట్ లోకి సామాన్యులను అనుమతించని పోలీసులు

సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్

చిత్తూరు జిల్లా కేంద్రం కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ కార్యాలయంతో పాటు ఇతర కార్యాలయాలూ ఉన్నాయని, వాటి భవనాలు వేరుగా ఉన్నప్పటికీ అక్కడ అధికారులతో పనిపై ఇతరులు వస్తుంటే ఎన్నికల నామినేషన్ల సందర్భంగా సామాన్యులను పోలీసులు అనుమతించకుండా తిప్పి పంపడం సరైన పద్ధతి కాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు గురువారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. నామినేషన్లు ప్రక్రియ కలెక్టర్ ఛాంబర్, జెసి ఛాంబర్‌లో మాత్రమే జరుగుతుందని, అయితే ఇతర కార్యాలయాల్లో లేకపోయినప్పటికీ ఆ భవనాలకు వెళ్లే వారిని కూడా పోలీసులు అనుమతించకపోవడంతో ప్రజలు వ్యయ ప్రయాసులతో వచ్చి తిరిగి వెళ్లవల్సి వచ్చిందన్నారు. ప్రజానీకానికి వెసులుబాటు కల్పించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఐసిడిఎస్ ఆఫీసు, డిఆర్‌డిఏ డ్వామా, బ్యాంకు ట్రెజరీ ఇతర కార్యాలయాల్లో పనిపై వస్తున్న ఎవర్ని పంపకుండా తిరిగి పంపించేస్తున్నారని, నామినేషన్ల ప్రక్రియ ఐదు రోజుల పాటు కొనసాగుతుందంటే ఐదు రోజులు ప్రజలు ఎవరో కూడా కలెక్టర్ ప్రాంగణంలో ఉన్న కార్యాలయాలకు వెళ్ళకూడదా అని ప్రశ్నించారు.

ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు
శిక్ష పడటం దళితుల విజయం

● కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వరయ్య

ప్రజాశక్తి-గంగవరం: శిరోముండనం కేసులో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు శిక్ష పడటం దళితుల విజయంగా భావిస్తున్నామని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరి ఈశ్వరయ్య ఓ ప్రకటనలో తెలిపారు. 28 సంవత్సరాల క్రితం తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం మండలం వెంకటాయపాలెంలో ఐదుగురు దళితులును చిత్రహింసలు గురిచేసి ఇద్దరి యువకులకు శిరోమండలం చేసిన సంఘటనలో విశాఖ ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ జిల్లా కోర్టు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులతో పాటు తొమ్మిది మందికి 18నెలలు జైలు శిక్షతోపాటు రెండు లక్షల 40వేల రూపాయలు జరిమానా విధించడం సంతోషంగా ఉందన్నారు. బాధితులకు అభినందనలు తెలిపారు. 28 ఏళ్ల క్రితం జరిగిన ఈ దారుణమైన సంఘటను ఖండిస్తూ ప్రముఖ పౌర హక్కుల ఉద్యమనేత ఉమ్మడి ఏపీ హైకోర్టు సీనియర్ న్యాయవాది బొజ్జా తారకం ఈ కేసుకు సంబంధించి పూర్తిగా అధ్యయనం చేసి ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న తోట త్రిమూర్తులుకి 6నెలలు బెయిలు రానివ్వకుండా కేసును నడిపించి ముద్దాయిల అందరికీ ఈవేళ శిక్ష పడడంలో బొజ్జా తారకం ప్రధానంగా న్యాయ పోరాటం ద్వారానే ఈవేళ శిక్షలు పడడం యావత్ దళిత జాతి గర్వించదగిన విషయంగా అంజయ్య పేర్కొన్నారు. ఇటీవల కాకినాడకు చెందిన డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యాన్ని అతి దారుణంగా చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబు కూడా యావజ్జీవిత కారాగార శిక్ష పడక తప్పదని ఈ సందర్భంగా అన్నూరి ఈశ్వరయ్య గుర్తు చేశారు.

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-గూడూరు టౌన్: గూడూరు రెండోవ పట్టణంలోనీ శ్రీ స్వర్ణాంధ్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఒలింపియాడ్ ఎగ్జామ్స్‌లో ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ ప్రైజ్‌లను అందచేశారు. అదే విధంగా కో-కరిక్యులమ్ యాక్టివిటీస్‌లలో తైక్వాండో, స్కేటింగ్, చెస్, క్లాసికల్ డ్యాన్స్ విభాగంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రగతి సంస్థ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుండే లక్ష్యన్ని ఎంచుకొని లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ డైరెక్టర్ సనత్ కుమార్ రెడ్డి, లైన్స్‌క్లబ్ సభ్యులు సేగు ప్రసాద్, అర్.ఎస్.ఎస్ సభ్యులు మురళీ నాయుడు, నవకోటి నాయుడు, అకాడమీ కో-ఆర్డినేటర్ హరి కృష్ణ, అకాడమిక్ డీన్ సునీల్ రాజ్, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సీహజు, సింధూ పాల్గొన్నారు.

విజ్ఞాన్ పాఠశాలలో
శ్రీరామనవమి సంబరాలు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి నగర పరిధిలోని ఎస్‌టివి నగర్‌లో గల విజ్ఞాన్ పాఠశాలలో గురువారం శ్రీరామనవమి సంబరాలను ఘనంగా జరిపినట్లు పాఠశాల కరస్పాండెంట్ జనార్ధన నాయుడు తెలిపారు. భావితరాలకు సనాతన భారత సాంప్రదాయ పండుగలను, వాటి విలువలను గురించి తెలియజేయడానికి పాఠశాలలో ఇటువంటి కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తున్నామన్నారు. పిల్లలు ఇటువంటి కార్యక్రమాల పట్ల మంచి ఆసక్తి చూపుతున్నారని హర్షం వ్యక్తం చేశారు.

21న అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణానికి భూమి పూజ

మాట్లాడుతున్న కార్స్ కార్యవర్గ సభ్యులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): తిరుపతి సందర్శనార్థం వచ్చే కమ్మ సామాజిక వర్గంతో పాటు అందరికీ ఉపయోగ కరంగా అన్ని వసతులతో కూడిన నిర్మాణం చేయాలని, అందరి సహకారంతో ఈనెల 21న అంతర్జాతీయ కమ్మ భవన్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్నామని కమ్మవారి అభ్యుదయ సంక్షేమ సంఘం(కాస్) అధ్యక్షులు పులిపాటి పురంధర నాయుడు తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా కాస్ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. గోవిందధామం నిర్మాణానికి, కరోనా, ప్రకృతి విపత్తులు ఇలా అనేక కార్యక్రమాలకు ఆర్థిక సహకారం కాస్ అందించిందన్నారు. ఆర్గనైజింగ్ సెక్రెటరీ వేమూరు జయరాం ప్రసాద్ మాట్లాడుతూ పేరూరు కూడలి వకుళమాత ఆలయం సమీపంలో ఈ భవన నిర్మాణానికి 21న విశ్రాంత సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కోసరాజ వీరయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేస్తారన్నారు. కాస్ ప్రధాన కార్యదర్శి గుర్రప్ప నాయుడు, కోశాధికారి తమ్మినేని వెంకటే శ్వర్లు, ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, గోవిం దప్ప నాయుడు, లీలా కృష్ణమ నాయుడు, చక్రపాణి, ఏబి నాయుడు పాల్గొన్నారు.

సీఎంపై దాడి టిడిపి కుట్రే: అజయ్ కుమార్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): సీఎం జగన్మోహన్ రెడ్డిపై జరిగిన దాడి టిడిపి కుట్రేనని, అందుకే టిడిపి నేత బోండా ఉమా దుండగుడు దుర్గారావు అన్న క్యాంటీన్ తొలగించిన దానికే దాడి చేశాడని వకల్తా పుచ్చుకొని చెప్పడంతో తేటతెల్లమైందని తిరుపతి జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు ఆరే.అజయ్ కుమార్ ఆరోపించారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ గెలుపే గగనంగా మారిన నేపథ్యంలో తిరుపతిలో మేము గెలుస్తాం అని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జనసేన పార్టీ అభ్యర్థుల నుండి ముడుపులు తీసుకుని సీట్లు కేటాయించారని బహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయన్నారు. సమావేశంలో యువజన విభాగం నాయకులు పసుపులేటి సురేష్, కార్తీక్, నీరజ్, రాజకుమార్ పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షకు హాల్ టికెట్లు విడుదల

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: గురుకుల పాఠశాలలో ప్రవేశం పొందేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 25న ప్రవేశ పరీక్ష జరగనుంది. వివరాలను బైరెడ్డిపల్లి ఏపీఆర్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ ఇ.ఆర్ శోభ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 5, 6, 8వ తరగతుల ప్రవేశానికి సంబంధించి ఈ నెల 25న ఉదయం పది గంటల నుంచి 12గంటల వరకు జిల్లా ప్రధాన కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహిస్తు న్నట్లు పేర్కొన్నారు. ప్రవేశ పరీక్షకు హాల్‌టికెట్లను విద్యా ర్థుల ఐ.డి, పుట్టిన తేదీ., ద్వారా http: //aprs.apcfss.in వెబ్ సైట్‌లో డౌన్ లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు.

నీటి సరఫరా
ట్యాంకర్లపై నిఘా..

● పారదర్శకత కోసం చర్యలు ● కమిషనర్ డాక్టర్ జె.అరుణ

నీటి ట్యాంకర్ల జీపిఎస్‌ను పరిశీలిస్తున్న నగర కమిషనర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: నగర పాలక సంస్థ పరిధిలో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వ్యవస్థను క్రమబద్ధీకరించడం, పారదర్శకత కోసం నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ గట్టి చర్యలు చేపట్టారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా నగరపాలక నీటి ట్యాంకర్లు, అద్దె ట్యాంకర్లు వాటికి నిర్దేశించిన మార్గాల్లో కచ్చితంగా నీటి సరఫరా చేశాయా? లేవా అని పర్యవేక్షించడం కోసం జీపీఎస్ నిఘా ఏర్పాటు చేశారు. వేసవి నేపథ్యంలో చివరన ఉన్నవారికి నీటి సరఫరా చేయడం, నీటి సరఫరా ట్యాంకరును ప్రతి నిమిషం పర్యవేక్షించడం ద్వారా అందరికీ నీరు అందించడమే లక్ష్యంగా ట్రాకింగ్ వ్యవస్థను తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం ద్వారా నిర్దేశించిన టాంకర్ నిర్దేశించిన ప్రాంతానికి వెళ్లిందా లేదా? ఎన్ని ట్రిప్పులు వెళ్లాయి అనే విషయాలను పక్కాగా పర్యవేక్షించనున్నారు. మున్సిపల్ ట్యాంకర్లకు, అద్దె ట్యాంకర్లకు జీపీఎస్ ట్రాకింగ్ అమర్చడం గత కొన్నాళ్లలో ఇదే మొదటిసారి. నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా చేసే అద్దె ట్యాంకర్లు, నగరపాలక ట్యాంకర్లకు జీపీఎస్ ట్రాకర్లను ఏర్పాటు చేశారు. గురువారం నగరపాలక వాహనాలు షెడ్డులో ట్యాంకర్లకు జీపీఎస్ ట్రాకర్ల బిగింపు ప్రక్రియను కమిషనర్ డాక్టర్ జె.అరుణ పరిశీలించారు. జీపీఎస్ ట్రాకింగ్ యంత్రాల ఏర్పాటు, వాటి పనితీరును పరిశీలించారు. జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను పక్కాగా పర్యవేక్షించాలని ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. ఇదే తరహాలో నగరపాలక పరిధిలో చెత్త తరలించే వాహనాలకు త్వరలో జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వివరించారు. కార్యక్రమంలో ఎంఈ గోమతి, డీఈ వెంకట ప్రసాద్, ఏఈ లోకేష్ పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో
అనేక లాభాలు

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని తిరుపతి ఏపీ సీఎంఎఫ్ హెచ్‌ఆర్ గీతారాణి తెలిపారు. గురువారం మండలంలోని నీరుపాకోట గ్రామంలో రామయ్య పొలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆశా, రేవతి, రజిని, భారతి, మునిశేఖర్ రెడ్డి, జయలక్ష్మి, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీ అమలు తీరును పరిశీలిస్తున్న కేంద్రం బృందం

ఆరోగ్య పథకాల పనితీరుపై కేంద్ర బృందం పరిశీలన

ప్రజాశక్తి-దొరవారిసత్రం: గ్రామాల్లో ఆరోగ్య పథకాల పనితీరుపై గురువారం నేషనల్ క్వాలిటీ అస్సురెన్స్ స్టాండర్జ్ బృందం పరిశీలించారు. దొరవారిసత్రం పీహెచ్‌సీ పరిధి లోని నెలబల్లి వైయస్సార్ విలేజ్ క్లినిక్‌ను పనితీ రును ఆరాదీశారు. అక్కడ ప్రజలకు అందిస్తున్న ఆరోగ్య సేవలను గురించి అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో ప్రధానంగా ఆరోగ్య పథకాల పనితీరు మదింపు వేశారు. ఇంకా వైద్య సేవలు మెరుగుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎన్కాస్ కోఆర్డినే టర్ శ్రావ్య, పీహెచ్సీ డాక్టర్స్ చైతన్య, చంద్రకళ, సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్స్ గోపికిరణ్, మైధిలి పాల్గొన్నారు.

'కోర్ డిసిప్లిన్ ఇంజనీర్లు దేశం దశను మార్చగలరు'

ప్రజాశక్తి-రామచంద్రపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలంలోని శ్రీసాయినాథ్ నగర్‌లోని మోహన్‌బాబు విశ్వవిద్యాలయం (ఎంబియు)లో గురువారం సస్టైనబుల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, అండ్ రోబోటిక్ టెక్నాలజీస్ (ఎస్ ఎంఏఆర్ టి)థీమ్‌తో మెకానికల్ ఇంజనీరింగ్‌పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేశంలోని పలు యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు హాజరయ్యారు. ముందుగా వక్తలు సావనీర్ పుస్తకాన్ని అవిష్కరించారు. "ఇంపార్టెన్స్ అఫ్ కోర్ ఇంజనీరింగ్ ఇన్ నేషన్స్ డెవలప్మెంట్" పై పలువురు ప్రసంగించారు. చెన్నైలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుండి డాక్టర్ జి.వెంకటరత్నం, బెంగళూరులోని డిఆర్‌డిఓలోని రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ నుండి డాక్టర్ వి.డిల్లిబాబు, సైంటిస్ట్-ఎఫ్, ఇందిరా గాంధీ సెంటర్ నుండి సైంటిఫిక్ ఆఫీసర్-ఎఫ్ డాక్టర్. ఎన్.ఎల్.పార్థసారథి ఆటోమిక్ రీసెర్చ్, కల్పకం, డి.దామోదర్ నాయుడు, సిఇఒ రావండ్స్ ప్లాస్‌టెక్ నుండి, వికాస్ సింగ్, మోహన్ బాబు యూనివర్సిటీ చీఫ్ గ్రోత్ అండ్ స్ట్రాటజీ ఆఫీసర్, ఆర్ సత్య మెహెర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం తోపాటు యూనివర్సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

ప్రజాశక్తి-పిచ్చాటూరు: తెలుగుదేశం పార్టీలోకి వెల్లువలా వస్తున్న చేరికలు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ప్రభంజనానికి నిదర్శనమని సత్యవేడు ఎమ్మెల్యే కూటమి అభ్యర్థి కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. గురువారం పిచ్చాటూరు పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో రామగిరి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ కేఎల్ వెంకటేశులు నాయుడు పాలేగార్ టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన మాట్లాడుతూ పార్టీలు ఏదైనాప్పటికీ పిలిస్తే పలికే స్థానిక సమస్యలు తెలిసిన ఎమ్మెల్యే ఆదిమూలం గెలుపే లక్ష్యంగా పనిచేయడం కోసం తద్వారా గ్రామాల అభివృద్ధి బాటలో పయనిస్తాయని అందుకే టిడిపి పార్టీలో చేరుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇలంగోవన్ రెడ్డి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, మాజీ సర్పంచులు పద్దు రాజు, రామ కృష్ణంరాజు, వాసు, నియోజకవర్గ ఎస్సీ సెల్ కార్యదర్శి నాగరాజు, రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో జోష్

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: రానున్న ఎన్నికల్లో మంత్రి ఆర్కే రోజా విజయానికి కృషి చేస్తామని వైసీపీ నాయకుడు ప్రతాప్ అన్నారు. పుత్తూరు మండలం కేబిఆర్‌పురంలో వైసీపీ సీనియర్ నాయకులు ప్రతాప్ గత కొద్దిరోజులుగా వైసీపీలో నిశ్శబ్దంగా ఉన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడటంతో మంత్రి రోజా ఆధ్వర్యంలో సొంతగూటికి చేరుకున్నారు. పార్టీకి ప్రతాప్ రావడంతో నాయకులు కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పార్టీ పుంజుకునుంది. రానున్న ఎన్నికల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజాని గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ సంపత్ కుమార్, బాబు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మద్యం షాపుల మూసివేత

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: తమిళనాడు రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలకు గాను ఆంధ్ర సరిహద్దుల్లోని ప్రభుత్వం మద్యం షాపును తాత్కాలికంగ మూసివేశారు. తమిళనాడులో పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ కార్యక్రమం జరుగుతున్నందున ఆ జిల్లా అధికారుల సలహా మేరకు ఆంధ్ర సరిహద్దుల్లో గల చిత్తూరు జిల్లా అధికారుల స్పందించి గంగాధర నెల్లూరు మండలం తూగుండ్రం గ్రామంలోని ప్రభుత్వ మద్యం షాపుకు ఎక్సైజ్ శాఖ వారు బుధవారం సాయంత్రం సీల్ వేశారు. తమిళనాడు సరిహద్దులో ఉన్న మందు బాబులకు మందు దొరక్క అవస్థలు పడ్డారు.

వైసీపీ నుండి టీడీపిలో చేరిక

ప్రజాశక్తి-గూడూరు టౌన్: ప్రజాగళం యాత్ర-సూపర్ 6 పథకాలు ప్రచారంలో భాగంగా గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో బీసీ కాలనీ ప్రాంతానికి చెందిన 50వైసీపీ కుటుంబాలు టీడీపిలో చేరారు. గూడూరు టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ టీడీపి హయంలోనే అభివృద్ధి జరిగిందన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అల్లూరు కరుణాకర్ రెడ్డి, మట్టం శ్రావణి రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మధు రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరగాలి.. సహకరించండి

- ఎన్నికల అధికారి చిన్నయ్య

ప్రజాశక్తి-పూతలపట్టు: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని పూతలపట్టు నియోజకవర్గం ఎన్నికల అధికారి చిన్నయ్య కోరారు. గురువారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈ నెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. ఉదయం 11గంటల నుంచి మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరించబడతాయని తెలిపారు. 29న సాయంత్రం మూడు గంటల వరకు ఉపసంహరణ ఉంటుందన్నారు. మే 13న ఉదయం ఏడు గంటల నుంచి 6గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. నియోజకవర్గంలో మొత్తం 262 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదే విధంగా 53 సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి తగిన ఏర్పాట్లు చేయడం

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎన్నికల అధికారి చిన్నయ్య

జరిగిందన్నారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో అభ్యర్థితో పాటు మరో నలుగురికి మాత్రమే కేంద్రానికి అనుమతులు ఉన్నాయన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని పాటించాలి: ఆర్‌వో

ప్రజాశక్తి-గూడూరు టౌన్: రాబోయే సాధారణ ఎన్నికలకు సంబంధించి ఫామ్ వన్ నోటిఫికేషన్‌ను గూడూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ విడుదల చేశారు. గురువారం నుండి 25వ తేదీ వరకు గూడూరు ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరిస్తారు. గూడూరు పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ అధికారి కిరణ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఫామ్ వన్ నోటిఫికేషన్ ను విడుదల చేశామని నేటి నుండి 25వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తామని తెలిపారు. నామినేషన్ కేంద్రానికి పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురిని మాత్రమే

అనుమతిస్తామని అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు వేయకూడదని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని వెల్లడించారు. నూతన ఓటర్ లిస్ట్ ఈనెల 25వ తేదీ నుండి అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఈ నెల 25 వరకే నామినేషన్లకు గడువు

- ఆర్‌వో రవి శంకర్ రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: సాధారణ ఎన్నికలు-2024కు గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన వేళ ఈ నెల 25వ తేదీ వరకు నామినేషన్లు దరఖాస్తు చేసుకోవచ్చని శ్రీకాళహస్తి రిటర్నింగ్ అధికారి రవిశంకర్ రెడ్డి తెలిపారు. స్థానిక రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఆర్‌వో రవిశంకర్ రెడ్డి గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి విడుదలైన గెజిట్ నోటిఫికేషన్ ఫారం-1 గురుంచి మాట్లాడారు. ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల మధ్య అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు సమయమిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థి వెంట నలుగురు ప్రతిపాదకులకు మాత్రమే ఆర్వో కార్యాలయంలోకి అనుమతి ఉంటుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.5 వేలు, ఇతరులు రూ.10వేలు చొప్పున నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని

చెప్పారు. గురువారం విడుదలైన భారత ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ ఫారం-1 అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద ప్రదర్శిస్తున్నట్లు తెలియజేశారు. 26వ తేదీన స్క్రూటినీ, అదే రోజు నుంచి 29వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. 29వ తేదీ సాయంత్రం పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే ప్రతి అభ్యర్థి అఫడవిట్ వివరాలను ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారి కార్యాలయం వద్ద అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళి ప్రకారం ఎన్నికల బరిలో నిలిచే ప్రతి అభ్యర్థి(ఎమ్మెల్యే) ఎన్నికల ఖర్చు రూ.60 లక్షలకు మించి ఉండరాదని సూచించారు.

సి.గొల్లపల్లిలో ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రాపురం(తిరుపతి రూరల్): చంద్రగిరి నియోజకవర్గ అభివృద్ధిని కొనసాగింప చేయడానికి మోహిత్ ను ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఆయన సోదరుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభ్యర్థించారు. తిరుపతి రూరల్ మండలం గొల్లపల్లి పంచాయతీ పరిధిలో గురువారం వైసిపి నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవగానే అందరికీ అందుబాటులో ఉండి ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా దగ్గరుండి పరిష్కారం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైఎస్ ఎంపిపి మాధవరెడ్డి, చొక్కా జగదీశ్వర్ రెడ్డి, తులసి రెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి పులివర్తి నాని సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి మంగళం పరిధిలోని సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీకి చెందిన వైసిపి నాయకులు చేరారు. గురువారం సప్తగిరి కాలనీ గ్రామపంచాయతీకి సంబంధించి స్థానిక టిడిపి కమిటీ కార్యాలయాన్ని పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వైసిపి నుండి టిడిపిలోకి నారాయణ, మహేంద్ర, బాలసుబ్రమణ్యం, వీరాస్వామి, మునుస్వామి, మునిరత్నం, రాజేష్, సంతోష్, నాగయ్య, లలితమ్మ, కాటయ్య, ఈశ్వరమ్మ, చెంగారెడ్డి, అమ్ములు, గంగాదేవి, లత, బాబు తదితరులు చేరారు.

అధికారం కోసం చంద్రబాబు

ఎలాగైనా మాట్లాడుతారు: నీలం బాలాజీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): అధికారం కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాగైనా మాట్లాడుతారని, అందుకు నిదర్శనం మొదట్లో వాలంటీర్లపై దుష్ప్రచారం చేసిన వ్యక్తి నేడు 10వేలు ఇస్తానని చెబుతున్నారని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నీలం బాలాజీ అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్లో ఆయన మాట్లాడారు. కులమతాలకు అతీతంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని వర్గాల ప్రజలకు నవరత్నాల పథకాలతో సంక్షేమాన్ని అందించిన వ్యక్తి సీఎం జగన్ అన్నారు. ఒకప్పుడు పెన్షన్ ఇవ్వాలంటే మరొకరు జాబితా నుండి తీసేయాల్సి వచ్చేదని, నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్స్ ఇచ్చే విధంగా జగన్ చొరవ చూపారున్నారు. క్షేత్రస్థాయిలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి ప్రజలకు అందాల్సిన ప్రతి ప్రభుత్వ సేవ అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఏపీలో ఉన్నత వర్గాలకు పేద వర్గాలకు ఎన్నికలు జరుగుతున్నాయని, ఎన్నికల్లో వైసీపీ మళ్ళీ తిరిగి అధికారం చేపడుతుందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వైసిపి మహిళ ప్రతినిధులు కవిత, విజయ, ఉష, విజయలక్ష్మి, రాజేశ్వరి, రాధా, పద్మజ, అనిత పాల్గొన్నారు.

టీడీపీలో చేరికలు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని రెంటకుంట్ల గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీ బూత్ కన్వీనర్ సావిత్రమ్మ తన కుటుంబీకులతో పాటు అనుచరులు సుబ్రహ్మణ్యం, ఉమాపతి, చిన్న, మునిరత్నమ్మ, శ్యామల, ఉమా, దేవా, మొగిలప్ప, శ్రీనివాసులు, రఘు, బ్రహ్మ, మోహన, జయ, బాల, అదేవిధంగా పాతూరుకు చెందిన జయకుమార్‌లు పార్టీలో చేరారు.

జీడిమాకులపల్లె మాజీ సర్పంచ్..

మండలంలోని జీడిమకులపల్లి పంచాయతీ వైసిపి మాజీ సర్పంచ్ పి.రఘునాథరెడ్డి తన సతీమణి కోమలాతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. వారితో పాటు వెంగంవారిపల్లి మాజీ సర్పంచ్ జయప్ప, మారేడుపల్లికి చెందిన బాబు, కొంగోళ్ల పల్లికి చెందిన సుబ్రహ్మణ్యం, యుగేష్, వరలక్ష్మి, శకుంతలమ్మ, దేవా తదితరులు మాజీ మంత్రి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ప్రతాపరెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సురేంద్ర బాబు, బాలచంద్రారెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు: పట్టణానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. గురువారం పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి, మాజీ వార్డు మెంబరు సుధాకర్, 15వ వార్డు ఇన్చార్జ్, సత్య గంగమ్మ గుడి వైస్‌చైర్మన్ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు కే. కృష్ణమూర్తిలతో పాటు టెంపో ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జగదీష్, రెడ్డప్ప, పట్టినాయుడులతో పాటు వారి అనుచరులు తెలుగుదేశం తీర్థం పూచ్చుకున్నారు. ఇక అదే విధంగా అంబేద్కర్ నగర్‌కు చెందిన పలువురు యువత మాజీ మంత్రి అమర్నాథరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు.

సింగిల్ విండో ఉపాధ్యక్షుడు..

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలంలోని కొత్తవెంకటాపురంకు చెందిన వైసిపి నేత, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు బాబునాయుడు, అదేవిధంగా ఎస్.ఆర్.పురం మండలం గంగమ్మగుడికి చెందిన వైసిపి నేత జయచంద్ర నాయుడులు జిల్లా పార్టీ అధ్యక్షుడు రాజన్, ఎమ్మెల్సీ రాంభూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉండవల్లిలో టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు సమక్షంలో గురువారం టిడిపిలో చేరారు. పాతపాళ్యం పంచాయతీ మాజీ సర్పంచ్ వెంకటేష్ నాయుడు పాల్గొన్నారు.

వానర వ్యథ!

- తాగునీటి కోసం కోతుల వెంపర్లాట
- భానుడి ప్రతాపానికి విలవిల
- దాహం తీరక ఉక్కిరిబిక్కిరి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): మానవ దాహానికి ప్రకృతి వనరులు ఇష్టానుసారంగా వినియోగింపబడుతున్నాయి. భూమిపై తాపాన్ని తగ్గించే చెట్లు, వృక్షాలు అభివృద్ధి పేరుతో రహదారుల్లో రోజురోజుకీ నేలకొరిగి పోతున్నాయి. మనిషి తన అవసరాల కోసం ప్రకృతి వనరులను వినియోగం తప్పనిసరి అయినా, అవసరానికి మించి ఉపయోగించుచుండడంతో ప్రకృతి ప్రకోపానికి మనిషి తాళలేకున్నాడు. ఈ భూమిపై మనిషితో పాటు అనేక జీవరాశుల మనుగడకు ముప్పు ఏర్పడుతోంది. వర్షపు నీటిని ఒడిసి పట్టడంలో ఎన్ని ప్రణాళికలు రూపొందించిన తగిన ఫలితాలు రాకపోవడంతో మన దేశంలోని ఎన్నో నగరాలు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఈ నేపథ్యంలో భూమిపై మనిషితో పాటు బ్రతికే సమాన హక్కు కలిగిన ప్రతి జీవి తాగునీటికి ఇబ్బందులు పడాల్సివస్తోంది. పెరుగుతున్న జనాభాతో నీటి వినియోగం అధికం కావడంతో తగిన నీటిని సరఫరా చేయలేని పరిస్థితుల్లో ప్రభుత్వాల నెట్టబడ్డాయి. వేసవి సమీపిస్తున్న సమయంలోనే భానుడు ప్రతాపానికి మనిషి తాళలేకున్నాడు. ఇక జీవాలు పరిస్థితి అయితే చెప్పనక్కరలేదు. గుక్కడి నీటి కోసం మనిషి వినియోగించి పడేసిన వాటర్ బాటిల్‌లను వెతుక్కుంటూ వెళ్లి తమ దాహాన్ని తీర్చుకోవడానికి కోతులు చేస్తున్న ప్రయత్నాలు కలచివేసింది. మంగళం పరిధిలోని తిరుమల నగర్ గ్రామపంచాయతీలో గల మంగళం ట్రెండ్స్ వద్ద ప్రజాశక్తికి చిక్కిన చిత్రాలు ఇవి. మనిషి ఇకనైనా తనతోపాటు బ్రతికే సమాన హక్కు కలిగిన జీవాలను బ్రతికించే ప్రయత్నాలు చేయాలని ప్రకృతి ప్రేమికులు కోరుకుంటున్నారు.

ర్యాంగింగ్ వ్యతిరేకతపై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: నగరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ర్యాగింగ్ వ్యతిరేక విభాగం సమన్వయకర్త డాక్టర్ సి.చిన్న పాపమ్మ, ర్యాగింగ్ వ్యతిరేకంపై సమావేశాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ ఆర్.వేణుగోపాల్ ఈ సమావేశానికి సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక పోలీసు విభాగానికి సంబంధించిన బి.లక్ష్మి ర్యాగింగ్ వ్యతిరేకతపై సుదీర్ఘమైనటువంటి ఉపన్యాసం చేశారు. అందులో భాగంగా మనిషి యొక్క ప్రాథమిక హక్కుల గురించి అట్లాగే విద్యార్థిని, విద్యార్థులు కళాశాలలో విశ్వవిద్యాలయాల్లో ఎలా మెలగాలో తెలిపారు. సామాజిక మాధ్యమాలను దుర్వినియోగం చేసుకోకుండా ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. దిశా ఆప్‌కు సంబంధించిన అనేకాంశాలను వివరించారు. ప్రతి సంవత్సరం నూతనంగా కళాశాలకు ప్రవేశించే విద్యార్థిని విద్యార్థులకు ఈ అంశంపై ప్రత్యేకమైన అవగాహనను కల్పించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సంవత్సరం మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తారని కళాశాల అధ్యక్షులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు భాస్కర్ రాజుగారు, ఐక్యూఏసి సమన్వయకర్త ఇందిరా ప్రియదర్శిని, డాక్టర్ పి.వరలక్ష్మీ, ఇ.జ్యోతి ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్మోహన్ సింగ్ కృషి ఫలితమే శ్రీసిటీ ఏర్పాటు

- మాజీ ఎంపీ చింతామోహన్

ప్రజాశక్తి-సత్యవేడు: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కృషి ఫలితమే శ్రీ సిటీ ఏర్పాటైందని తిరుపతి మాజీ ఎంపీ, కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చింతా మోహన్ ఉద్ఘాటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సత్యవేడులో పర్యటించారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలో భాగంగా శ్రీ సిటీ ఆవిర్భవించిందని ఆయన స్పష్టం చేశారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన శ్రీ సిటీలో ప్రస్తుతం 60వేల మంది సత్యవేడు ప్రాంతవాసులు ఉపాధి పొందుతున్నారని తెలిపారు. భారతదేశానికి ప్రధాని నరేంద్ర మోడీ చేసింది ఏమీ లేదన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నట్లు జోష్యం చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో ఎక్కడ చూసినా కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు. ప్రధానంగా సత్యవేడులో కాంగ్రెస్‌కు చల్లటి గాలివీస్తోందని, కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకులు ఐదేళ్లుగా దోచుకున్న డబ్బుతో ఎలాగైనా గెలవాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. టికెట్ దక్కని వాళ్లు ఆ పార్టీ నుంచి ఈ పార్టీలోకి, ఈ పార్టీ నుంచి ఆ పార్టీలోకి మారుతూ అధికారం కోసం తహ తహలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలు టిడిపి, వైసిపిలను నమ్మేస్థితిలో లేరని కాంగ్రెస్‌కి పట్టం కట్టాలని నిర్ణయించుకుని ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శ్రీరామచంద్రారెడ్డి, శిఖామణి, చల్లదురై, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అధైర్యపడొద్దు.. అండగా ఉంటా

- గాంధీపురం బహిరంగ సభలో పులివర్తి నాని

ప్రజాశక్తి-రామచంద్రపురం(తిరుపతి రూరల్): తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయితీ ప్రజలందరికి అండగా ఉంటానని ఎవ్వరూ అధైర్యపడొద్దని, ఆదరించి గెలిపించాలని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. చిన్న చిన్న కారణాలతో అధికార పార్టీ నేతలు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అక్కడి స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదని స్థానికులు తెలిపారు. మురుగు నీరు రోడ్లపైకి చేరుతున్నా పట్టించుకోలేదని ఆరోపించారు. గురువారం గాంధీపురంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈసారి అవకాశం ఇస్తే నిత్యం నియోజకవర్గంలో పర్యటిస్తూ అందరికీ అందుబాటులో ఉంటూ.. ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం గాంధీపురంలో నూతన కార్యాలయాన్ని పులివర్తి నాని ప్రారంభించారు.

గాంధీపురం సభలో మాట్లాడుతున్న పులివర్తి నాని

వైసీపీకి గుడ్ బై చెప్పిన నేతలు

తిరుపతి రూరల్ మండలం గాంధీపురం పంచాయతీకి చెందిన భరత్, జానీ, నాగరాజు, రాజు, మునిశేఖర్, చక్రి, మోహన్, రాఖీ, గురు, పండు, లోకేష్, రేవంత్, మహేష్, నాగరాజు, నవీన్, సాయి, మురళి, రాజులు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరారు. పులివర్తి నాని గెలుపునకు కృషి చేస్తామని కొత్తగా పార్టీలో చేరినవారన్నారు.

ఈ నెల 22న అమరనాథ రెడ్డి నామినేషన్

- ప్రజలంతా తరలిరావాలని పిలుపు

ప్రజాశక్తి-గంగవరం: ఈనెల 22వ తేదీన పలమనేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్.అమరనాథరెడ్డి తన నామినేషన్‌ను దాఖలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీలో గురువారం ఆయన మీడియా సమావేశంలో పాల్గొని వివరాలను వెల్లడించారు. 22వ తారీఖు ఉదయం 10గంటలకు స్థానిక ఓం శక్తి ఆలయం వద్ద పూజల నిర్వహించి ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. ఓం శక్తి ఆలయం వద్ద నుంచి అయ్యాకన్నా వీధి, బజార్ వీధి, జవిలివీధి మీదుగా ర్యాలీ నిర్వహించి స్థానిక వి.వి.మహల్ వద్ద కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, కార్మికులు, కర్షకులు, రైతులు, యువత, మహిళలు, అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో పాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాబు, పవన్ అధికారంలోకి రాలేరు: భూమన

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ తలకిందులుగా తపస్సుచేసినా అధికారంలోకి రాలేరని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో వాళ్ల ప్రభుత్వం కలలో కూడా రాదన్నారు. రెండున్నర కోట్ల మంది ప్రజలు జగనన్న సంక్షేమ ఫలితాలను అనుభవిస్తున్నారు. రాష్ట్ర ప్రజలందరికీ జగనన్న ఉంటేనే మళ్లీ తమకు పథకాలు అందుతాయన్న అభిప్రాయం ఉందన్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ వస్తే సంక్షేమం అంతా గాలికి కొట్టుకు పోతుందన్న భయం నెలకొంది. జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉంటే తాము కూడా అధికారంలో ఉన్నట్టేనని పేదలంతా భావిస్తున్నారు. జగనన్న పక్కనే నిలబడతామని ప్రజలంతా స్పష్టంగా ప్రకటించారని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో తిరుపతిలో వైసీపీ అభ్యర్థి అభినయ్ రెడ్డిని ఆదరించి, గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీష, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.